ఓం.

మైత్రేయి.

(ప్రాచీన వైదిక కథ)

శ్రీ సీతానాథ తత్త్వభూషణులవారిచే రచింపబడిన
ఆంగ్లగ్రంథమునకు ఆంధ్రానువాదము.

అనువాదకర్త్రి

జ్ఞానాంబ.

మహేశా ప్రెస్ బందరు.

1932.

ఓం.

మైత్రేయి



(కా క ,దీకక)

శ్రీ సీతానాథ తత్త్వభూషణులవారిచే రచింపబడిన
ఆంగ్లగ్రంథమునకు ఆంధ్రానువాదము.

అనువాదకర్త

జ్ఞానానంద.

మాహేశా ప్రెస్ బందరు.

1932.

అంకితము.



ఈగ్రంథము శ్రీయుత మాదిరెడ్డి సీతారామయ్య నాయుడుగారి ధర్మపత్నియు, పరమ సాధ్వీమణియు, కీర్తిశేషురాలునునగు మాదిరెడ్డి తాయారమ్మగారి జ్ఞాపకార్థమాయమ కుమారుడు మాదిరెడ్డి గోవిందరావు నాయుడుగారును, కోడలు శ్రీమతి మాదిరెడ్డి ఆండాళ్లు తాయారమ్మగారును శ్రద్ధాపూర్వకముగా నచ్చువేయించినందున నిది పరలోకవాసినియగు నాపవిత్ర చరిత్ర కంకితము చేయబడినది.

జ్ఞానాంబ.

ఓమ్.

ఉపోద్ఘాతము.

ఈచిన్నిపొత్తమునను ల్లేఖింపబడినకథానాయికయగు మైత్రేయినిగూర్చి కొంచెము చెప్పకుండనుండజాలను. ఆమె యెవరు ? ఆమెయొక ప్రాచీన భారత నారీమణి. ఆధ్యాత్మిక తేజోవిరాజిత. సద్భావరత్నఖని. అఖండబ్రహ్మజ్ఞానసధుని. ఆయమయెట్టిది ? అవక్రపరాక్రమమూలగు రణరంగంబునకుఁజేరి శత్రుసేనాసమూహములఁజీల్చి చెండాడి రాజ్యంబులఁరక్షింప ప్రాణంబులనర్పించిన వీరనారీమణులకుగాని, యనన్య సామాన్యప్రతిభావిశేషము వెల్లివిరియ గ్రంథంబుల రచించి సత్కీర్తినార్జించిన కవయిత్రీ శిరోమణులకుగాని, సర్వసర్వంసహా చక్రంబు నవలీలనేలంజాలున శేష శేముషీధురీణత్వ రాజ్యాంగ రహస్యంబులనెల్ల నెఱింగి, పరిపాలనాపాటవంబు మెఱయ రాష్ట్రంబుల నేలిన రాజ్ఞీమణులకుగాని, సపత్ని దుర్లభమైనట్టి యూపదవిని తరతమ భాగతమ్యములతో కూడిన శ్రేష్ఠపదవులనన్నిటిని మించిన యుత్కృష్టబ్రహ్మపదవిని మైత్రేయి పొందగలిగెను. కావున నానావిధయోగాధ్యాత్మికతా మే బ్రహ్మదండిగాగల భారత దేశమున భావిసోదరీమణుల

కొంటు యథార్థమగు నాదర్శమును ప్రదర్శించిచిరస్మరణీయ
యైనది.

ఆమె యెప్పటిది ? అది వైదిక యుగము. అప్పటి
భారతీయులు నాగరికతానగముయొక్క యుచ్ఛశిఖరమునధి
రోహించియుండిరి. వారివిజ్ఞాన తేజము మధ్యాందిన మార్తాండ
తేజమువలె పరిసరప్రదేశములకేగాక సుదూర ప్రదేశములకు
సైతము వెలుగునీయగలిగియుండెను. వారధ్యాత్మవిషయిక
జ్ఞానము ప్రకృతిశక్తులను, అదృష్టదేవతలను, కల్పితకథలను
మాటయనాద్యంతమును, సనాతనపురుషుడగు పరబ్రహ్మతత్
త్వమును గుర్తించి తద్విషయిక విచారమున కగ్రస్థానము
నిచ్చియుండెను. బ్రహ్మజ్ఞానపరిమళముచే నాటి భారతీయ
వాతావరణము సువాసితమై రాజుల సభారంగములకు, ప్రజల
కార్యరంగములకు, నింతేల సంగరరంగములకు సైతమా
గుమగుమలను వ్యాపింపజేయుచుండెను. రాజర్షి యగు జనకుని
యాస్థానమున క్షాత్రతేజమును మిగిలి బ్రాహ్మతేజమే ప్రకా
శించెను. పేరెన్నికగాంచిన యాజ్ఞవల్క్యునివంటి బ్రహ్మజ్ఞా
నులతోడను, సార్థకనామములగు మిత్రునివంటి మంత్రులతో
డను, బ్రహ్మనిష్ఠాగరిష్ఠులగు సత్తపోధనులతోడను జనకుని
కొలువుకూట మలంకృతమగుచుండెను. నిష్పక్షపాతి
యగు జనకరాజు తనసభలో నారీమణులకుకూడ గౌరవస్థాన
మిచ్చి నేటి సంకుచితభావ సంక్షుభితచేతస్కులగు సభా

దరులకొఱకు చక్కని పాఠము నాయత్తపరచియుంచెను. బ్రహ్మనిష్ఠగల రాజు, ప్రజలు, బ్రహ్మనిష్ఠగలస్త్రీలు, పురుషులు బ్రహ్మవాదులగు భార్యలు, భర్తలునై జనకరాజ్యము జ్ఞానరాజ్యమనదగియుండెను. ఆహా ఏమి సౌభాగ్యము! అట్టి కాలమున, నట్టిరాజ్యమున నట్టిప్రభువునకు మంత్రియైనట్టి మిత్రునకు పుత్రియై పుట్టిన మైత్రేయి యట్టిది కాక యెట్టిది కానేర్చును? కన్యకగానున్నంతకాలము విద్యాభ్యాసలంగరచుట తోడను, బ్రహ్మతత్త్వవిషయిక శ్రవణముతోడను నామె సమయము వినియోగమయ్యెను. వివాహితయైన పిమ్మట బ్రహ్మజ్ఞానసంపాదనముతోడను, బ్రహ్మధ్యాన తత్పరతతోడను, నామెకాలముగడచెను. బ్రతుకంతయు నాధ్యాత్మికతకు నిలయమైవిలసిల్లెను. అతులవిద్యాచతురయయ్యు బ్రహ్మవిద్యనే ప్రధానవిద్యగా మన్నించెను. రూప, లావణ్య, విభవవిభాసితయయ్యు, నైహికసుఖవాంఛలదగుల్కొనక జ్ఞానవృద్ధుడును, బ్రహ్మనిష్ఠ గృహస్థుడును, భోగలాలసతకతీతుఁడును, నైన యాజ్ఞవల్క్యుని వరించి పెండ్లియాడెను. సంసారభారమును, సర్వాధికారమునుసపత్నియగు కాత్యాయనికే వదలి తానొక సన్న్యాసినివలెనే జీవితము గడపెను. బ్రహ్మవిదులలో పట్టభద్రుడగు యాజ్ఞవల్క్యుని కోరికోరి వివాహమైనందులకు తన యభీష్టము తీరునట్లతని జ్ఞానబోధాసుధారసపానముచేయుచు నానందించుటయే యామె గృహిణీజీవితకర్తవ్యమైయుండెను.

శయనాగారమునందు గాకతపోగృహమునందే మైత్రేయి భర్తతోనుండగోరెను. ఎంతటి ధీరస్వాంత ! ఎట్టిజ్ఞానపిపాస ! ఏమినిష్ఠ! మైత్రేయిని పరిణయంబైన పిదప కొంతకాలమునకు యాజ్ఞవల్క్యుడు సన్యాసస్వీకారము చేయనెంచి తనయాస్తి నెల్ల రెండుభాగములుగా పంచి కాత్యాయనీదేవి కొకభాగమునుంచి రెండవభాగమును మైత్రేయికీయ నుద్దేశించితినని పలుకగా మైత్రేయి యావిత్తమువలన నమృతపదవిలభించునాయని ప్రశ్నించెను. ఆచిత్రప్రశ్న యెట్టిదో చూడుడు !

శ్లో॥ సాహోవాచ మైత్రేయీ। యన్నుమ ఇయంభగోః।సర్వాపృథివీ విత్తేన పూర్ణాస్యా। త్కథంతేనామృతాస్యామితి...

హేస్వామిన్ ! ఈసమస్తపృథివీవలయము ధనముతో సంపూర్ణముగా నిండియున్నదనుకొందము. అట్టి దానిని మీరు నాకిచ్చెదరనుకొందము. అప్పుడాయైశ్వర్యమువలన నాకమృతత్వము లభించునా ? మైత్రేయియొక్క ప్రశ్నవిని యాజ్ఞవల్క్యుడు విత్తమువలన నమృతపదవి లభింపదని తెలుపగా మైత్రేయి

శ్లో॥ ...యేనాహంనామృతాస్యాం కిమహంతేన కుర్యాం యదేవ భగవాన్వేదతదేవమే బ్రూహీతి.

దేనివలన నేను ముక్తురాలనుగానో యటువంటి ధనముతోనే నేమిచేయుదును? పూజ్యుడవగు నీవుదేనిని ముక్తిసాధనముగా తెలిసికొంటివో దానినే నాకుచెప్పుమా! అని వచించి యాజ్ఞవల్క్యుని బ్రహ్మజ్ఞాన సంపత్తిలో పాల్గొననెంచి యతడీయదలచిన లౌకికభాగ్యమునంతయు తృణీకరించి భర్తకుందగిన సహధర్మచారిణియై వరగెను.

తల్లీ! మైత్రేయీ ధన్యురాలవు. ధన్యురాలవు. దేహాత్మబుద్ధిం జేసి బద్ధులై బ్రహ్మజ్ఞానదూరులై పరిభ్రమించు విషయాసక్తులు నీయడుగుజాడల ననుసరించి ధన్యులయ్యెదరుగాక. శాంతి ప్రదమగు నీపవిత్రచరిత్రము భారతాంగనలకును, లోకమునందలి సమస్తాంగనలకును వరణీయాదర్శమై వెలయునుగాక.

మైత్రేయియను నీకథను శ్రీసీతానాధతత్వభూషణులవారు ఆంగ్లభాషలో రచించిరి. దీనింగూర్చి నేను కొంతకాలము క్రిందట వింటిని. కాని గతవత్సరమువఱకు నాగ్రంధమును చదువలేదు. చదివినతోడనే తెనిగింప బుద్ధి పుట్టినది. భాషావిషయిక ప్రతిబంధములకు జంకక, నాయసమర్ధతను విస్మరించి తెనిగింప సాహసించితిని. గ్రంధమాపండిత విరచితము. విషయమా బ్రహ్మతత్త్వ ప్రతిపాదకము. భాషయా బాగుగరాని యాంగ్లము, అనువదించినది. ఆయాయిన్నిటి

యందును నసమర్థురాలనగు నేను. మఱియొకరెవరైన నీయను వాదమునకుఁబూనియుండినచో నెంతేని బాగుండెడిది. ఐనప్పటికి దీనింజదువుటవలన నాయాంధ్ర సోదరీ మణులు కొందరైనను మైత్రేయియొక్క పవిత్రచారిత్రముననుకరించి యాధ్యాత్మిక జీవితములగడపఁగల్గెదరేని నేను కృతకృత్యంగా నొప్పుదునని నాతలంపు. ఇంగ్లీషు మాతృకనుండి యీపొత్తమున ననువదించి ప్రకటించుట కనుమతించినందుకు శ్రీ జి. ఏ. నటేశన్ కంపెనీవారికి నేననేకవందనములర్పించుచున్నాను.

జ్ఞానాంబ.



ఓమ్.

మైత్రేయి ప్రథమప్రకరణము.

పాఠకులు నాకథనక్రమము చేసుకొనవలయుననిన తాము మదరాసుమున్నగు నేతావులలో నివసించువారైనను బీహారుగ్రామములో నున్నట్లు భావించుకొనవలయును. మఱియు నా మార్గమునను దాదాపు నాల్గువేల సంవత్సరముల కావలి కాలమువఱకు కూడ పోవలయును. ఏమన నేనిపుడు ప్రాచీన గ్రంథములగు ఉపనిషత్తులలో నుదాహరింపబడినట్టియు నవ నిషగ్రిచనకువలయు సాధనముల సమకూర్చినట్టియు పురాతన సంఘటనలు ఘటిల్లిన కాలమునుగూర్చి చెప్పుచున్నాను. పురాతన రాజ్యమైన మిథిలలోని జనకపురముయొక్క పొలిమేరలలో నిలువబడుదము. ఇంకను భావనాపక్షములతో నా పట్టణముచుట్టు నెగురదము. ఇందుమూలమున మనము విశాలప్రదేశమును చూడ నేర్తుము. మనచుట్టునేమిజరుగుచున్నదో బాగుగ తెలిసికొనుటకు సమర్థులమగుదుము. జనకపురము పూర్వకాలమున పాండిత్యమునకు మహాప్రసిద్ధమై యాజ్ఞవల్క్యఋషిసత్తమునకు వేదాంతసంబంధికసహవాసియు, స్వై

హేతువునైయుండినట్టియు, తరువాతి యితిహాసములలో సీత తండ్రియనియు, రాముని మామయనియు వర్ణింపబడినట్టియు రాజర్షియైన జనకుని నగరమని చదువరులకు జ్ఞాపకముచేయ వక్కరలేదు. నేనివఱకే ప్రస్తావించినరీతిని ప్రాచీన జనక నగరప్రాంతములలో నచ్చటచ్చట దిబ్బలు, మెట్టలు గలిగి కొంతవఱకు నిర్జనమైయున్న సమభూమిపై గాలిలో నెగ యుదము. వినిర్మలగ్రీష్మప్రాతఃకాలము, ఉదయమై గంటన్న రమాత్రమైనది. ఇప్పుడా సమభూమిగుండ ముగ్గురు బాట సారులు మెల్లగానడచుచు జనకనగరమువైపునకు పోవు చున్నారు. ఈముగ్గురును దీర్ఘకాయులు దృఢగాత్రులు వర్త మానకాలపు బీహారువాస్తవ్యులనుండి చాలభేదించియున్నారు. వీరిలో నిద్దరాకాలపువైఖరిని నాయుధధారులై యున్నారు. చేతనొకవిల్లు, వీపునసమ్ములపొది, నడుమునవ్రేలుచు నొఱలో మున్న పట్టాకత్తి యిరువురకును నున్నవి. ఒక్కచూపులో వారు క్షత్రియశాఖకు చెందినవారని కనుగొనవచ్చును. సామాన్యమై పరిశుభ్రముగనున్న వస్త్రధారణము గంభీరై కాగ్రతావిశిష్టమగుముఖమండలము; నిర్దుష్టముగానున్న వా గ్ధోరణి వీనినిబట్టి మూడవ వ్యక్తి విద్వాంసుండగు బ్రాహ్మ ణుండని సులువుగాగుర్తింపవచ్చును. వాస్తవమునకీ బ్రాహ్మ ణుడు జనకునియమాత్యులందరిలోను మిక్కిలి విశ్వాసపాత్రు డగు మంత్రియును, జ్ఞానియునునగు మిత్రుడేకాని వేఱవరును

కాదు, రాజుగారిచే నొప్పగింపబడిన ముఖ్యరాయభారము నిమిత్తము సమీపపట్టణమునకు కరిగి కార్యానంతరము జనకపురమందలి స్వగృహమునకు మఱలివచ్చుచున్నాడు. యోధులాతని రక్షణార్థము వెనువెంటనున్నారు. ఆక్షత్రియద్వయము యొక్క పదవులనుగూర్చియు, విధులనుగూర్చియు మనకథ నడచినకొలది నెక్కువగా తెలిసికొందుము. ప్రస్తుతమాపథికులు ముగ్గురును దేనిలో మగ్నులైనట్లు కన్పట్టుచున్నారో ఆసంభాషణభాగమును కొంచెమాలకింతము. రాచవారియందొకడు పండితునిజేరియిట్లనెను. "పూజ్యుడవగునార్యా నేను వారణాసినుండి తిరిగివచ్చినప్పటినుండియు మీముఖమునందొక విచిత్రవ్యాకులతను గమనించుచున్నాను. ఇప్పుడు సైతము మీమనస్సు చలించుచు, మనసంభాషణము మధ్య శ్రద్ధలేమిని పొందుచుండుట నాకు గోచరించుచునేయున్నది. మాకెఱిగించుటకు మీకభ్యంతరములేదేని మీవ్యాకులతకుంగల కారణము తెలిపిన మేము మీకెంతయు కృతజ్ఞులము కాగలము."

మిత్రుడు:—"యజ్ఞదత్తా! నీకును, విష్ణుమిత్రునకును తెలియనీకుండ దాచవలసిన విషయమెద్దియులేదు. ఆమహాసభజరిగిన మరునాడే నావ్యాకులతను విష్ణుమిత్రుడు కనిపెట్టి దాని కారణమరయగోరెను. నేనుతరువాత చెప్పెదనంటిని. కాని యింతదనుక నవకాశము కలుగనేలేదు. ఇపుడు మీకు

రిద్దరు నొక్కట లభించినారు, నేనిపుడు నెమ్మదిగా చెప్ప గలను. నాహృదయమును విప్పి మీకు చూపుటకు నాకే యభ్యంతరమును లేదు ''

యజ్ఞదత్తుడు:—''మీరు చెప్పిన దే మహాసభనుగూర్చి నేను దూరముగా నుంటిని. సభనుగూర్చి నాకేమియు తెలియదు. నేనువారణాసికి వెడలునప్పుడొక గొప్పయజ్ఞముకొఱకు రాజగృహమున సన్నాహములు జరుగుచుండెను. ఆయజ్ఞమునకు సంబంధించి సభసమావేశమయియుండెనా? మీరుచెప్పునది దానిగూర్చియేనా?

విష్ణుమిత్రుడు:—''నీవప్పుడు లేకపోవుటచేత నొక గొప్ప లాభమును పోగొట్టుకొంటివి. ఆసభకు సమానమైన వేఱొండు సభను నేనెన్నడు చూచియుండలేదు. అట్టి సభ జరిగియుండినట్లు లోకప్పుడును వినియుండలేదు.''

యజ్ఞదత్తుడు:—మనపండితవర్యులలో నెవ్వరెవ్వరు సభలోనుపన్యసించిరి''?

విష్ణుమిత్రుడు:—''సుప్రసిద్ధులొక్కరుకూడ ప్రసంగించకుండనుండలేదు. కాని గార్గీదేవి ప్రసంగమును, పండిత యాజ్ఞవల్క్యుడాయమప్రశ్నల కిచ్చిన సమాధానములును మిక్కిలి ప్రశంసార్హములై యున్నవి.''

యజ్ఞదత్తుడు:—"వాదవిషయమేదై యుండెను."

విష్ణుమిత్రుడు:—"ఏవిషయమును ముందుగా స్థిరపరుపబడలేదు. అప్పుడటనున్నవారు యాజ్ఞవల్క్యుని వివిధవిషయములను గురించి నానావిధములప్రశ్నలనడిగిరి. ఆప్రశ్నలెల్ల నానాకాలములందలి వడగల వ్యాధారములతో నిండియుండెను. ఆప్రశ్నలకు త్తరములిచ్చుటలో యాజ్ఞవల్క్యుడు పలువిషయములను గురించి తెలుపవలసినవాడయ్యెను. గార్గీదేవి పరబ్రహ్మముయొక్క సర్వవ్యాపకత్వమును గూర్చి ప్రశ్నించెను. ఉద్దాలకమునిఅంతర్యామియగు పరబ్రహ్మమును గూర్చి ప్రశ్నించెను. నాకుతీరిక గల్గినతోడనే యాప్రశ్నలనుగూర్చియు, నాప్రశ్నలకుయాజ్ఞవల్క్యుడొసగిన జవాబులయొక్క సారాంశమునుగూర్చియు వివరముగా నీకెఱిగింతును. అంతకు ముందుగాని యటుతరువాతగాని నేనెప్పుడును యాజ్ఞవల్క్యుడా సందర్భమున తెలియజేసినంత చక్కనిదైవతత్త్వవివరణమును వినియుండలేదు."

యజ్ఞదత్తుడు:—"వారెల్లరు నట్లు యాజ్ఞవల్క్యునిపై కవియుటకు కారణమేమి?"

మిత్రుడు:—యాజ్ఞవల్క్యుడు మొదట కొంచెమవివేకముగా ప్రవర్తించెను. ఈవాదమునకంతకు నదియే

మూలము. ఎటులైనను దానివలన నత్యుత్తమ ఫలితము కలిగినది. స్మరణీయమగు నాసభలోవలె మరిగో సమయ మునందును యాజ్ఞవల్క్యుని పాండిత్యమును, నాధ్యాత్మికాను భవమును నంత స్వచ్ఛముగా ప్రకాశింపలేదు. అతడింకను యువకుడే. ఆతని వయస్సు ముప్పదియేండ్లు మాత్రమే. ప్రథమ వయస్సునందే బుద్ధియొక్క తేజమిట్టిదై మనుష్య త్వమునందు పూర్ణతగాంచిన పిదప నాతని ప్రతిభ కెంతయు తృష్టసిని యందుండునోగదా ఇట్టి యోగ్యుడగు శిష్యునితో వైశంపాయనఋషి కలహించుటకును శిష్యాధికారములు లేకుండజేయుటకును నొల్లతలపడెనో చిత్రముగనున్నది''

యజ్ఞదత్తుడు:—''అందువలన యాజ్ఞవల్క్యునకెవ్వి ధమగుకీడుగాని కలుగునని నేననుకొనను మఱియు నది మన కేనష్టమును గాదవింపనేరదు. వైశంపాయనుడు బోధించు వేదమును కృష్ణ యజుర్వేదమని వర్ణించుటయందు యాజ్ఞవ ల్క్యుడు న్యాయమే వచించినాడు. వైశంపాయనుని శిష్యు లందు, గొందఱవలన నే నావేదమును వినియున్నాను. మూల గ్రంథము, వ్యాఖ్యానము, మంత్రభాగము, బ్రాహ్మణము అన్నియు విచిత్రముగా కలసిపోయినవి. దానిని పఠించుట చీకటిగదిలో ప్రవేశించుటను పోలియున్నది. అట్టి వేదము కృష్ణమని పిలువబడుట చాల బాగు. యాజ్ఞవల్క్యపండితు

దిపుడు మీసహాయముతో నేర్చి కూర్చుచున్న శుక్లయజుర్వేదము సార్థకనామకాగలదని నాతలంపు. అయినను దీనిని గూర్చి విశేషముగా మఱియొకప్పు డడుగవలయుననియున్నది. దయచేసి విశ్వామిత్రుడు వచించిన ప్రశ్నాప్రవాహమేల యాజ్ఞవల్క్యునిపై ప్రవహించెనో నాకిపుడెఱిగింపుడు."

మిత్రుడు:—"జనకరాజు బంగారు పత్రములచే మూయబడిన కొమ్ములుగల వేయిగోవులను సభాస్థలి సమీపమున నొక యావరణములో పెట్టియుంచి యటసమావేశమైన వారితో నిట్లునుడివెను. పూజ్యులగు నో బ్రాహ్మణులారా! మీయందఱియందు నుత్తమోత్తమజ్ఞాని యెవరో వారి నీ గోవులం దోలుకొని పోనిండు."

యజ్ఞకర్తుడు: - "అద్భుతము ! నేను త్తమోత్తమజ్ఞానినని చాటుకొనునట్టి లజ్జాహీనుడెవడుండును ?"

మిత్రుడు:—"ఆకారణముననే నేను యాజ్ఞవల్క్యుడు మొదట కొంచెమవివేకముగా ప్రవర్తించెనని చెప్పితిని. ఆవులపై నాతనికెంత ప్రేమయో నీవెఱుగుదువు కాదా! అతని యందదియొక బలహీనతగా పరిణమించినది. సభికులెల్లరు మౌనముగనుండుటను ఒక్కరుకూడ గోవులు తమవని

---

* ఈయంశము యజుర్వేదమును రెండుశాఖలుగా (కృష్ణ—శుక్ల) విడదీయుటకు కారణమైన ప్రమేయములకు సంబంధించినదై యున్నది.

యసేకుండుటను చూచి యాజ్ఞవల్క్యుడు తనశిష్యులలో నొకనిం బిలిచి ఓప్రియబాలకా! ఈగోవులను నాయింటికిం దోలుము" అని చెప్పెను.

యజ్ఞదత్తుడు:—"ఆహా! ఎంతచిత్రము!"

మిత్రుడు:—"అందఱకు నతని నడత విచిత్రముగ నే దోచెను. పైకి రానీక యడచిపెట్టబడిన కోపపూరితమగు భాష సభయందంతటను ప్రబలసాగెను. చిట్టచివరకు జనకుని హోతృయగు అశ్వలుడు తన క్రోధమును వెడలఁగ్రక్కెను. అతడు యాజ్ఞవల్క్యుని నిట్లడిగెను. అయ్యా! మీరు మాయందఱిలోను నుత్తమోత్తమజ్ఞానులైనట్లు నిక్కముగా తలంతురా?"

యాజ్ఞవల్క్యుడిట్లనెను. "ఉత్తమోత్తమజ్ఞానులకు నేనువ్రణమిల్లెదను. కాని నేనీగోవులనురూఢిగా వాంచించుచున్నాను. మీరడుగు ప్రశ్నలకన్నిటికి నుత్తరములీయఁగలిగినచో నేనీ గోవులంగ్రహించుటకు బహుశామీరంగీకరింప వచ్చును. ప్రశ్నింపబడుటకు నేనెంతయు సంతసింతును." విష్ణుమిత్రుడు చెప్పిన ప్రశ్నాప్రవాహము ప్రవహించుటకిదియే సంకేతమాయెను. ఆవిషయము నంతయు సవిస్తరముగా నీకు తీరికగనున్నపుడు విష్ణుమిత్రునివలన వినవచ్చును.

యజ్ఞదత్తుడు:—"తప్పకుండ నేనట్లుచేయుదును. కాని

దయయుంచి యివ్వుడు నాముఖ్యప్రశ్నకు జవాబీయవలయును. సభనుగూర్చి యడుగుచు నేను దీనిని మఱచిపోవుచున్నాను. మీవ్యాకులతకు హేతువేమి? మనము నేర్పాటుకొనుచున్న సభకును, మీచింతకును సంబంధమేమి?''

మిత్రుడు:—''నావ్యాకుల కారణము నాకుమార్తెయే. ఆమెకిప్పుడు పదునెనిమిదేండ్లు ఆమెకు వివాహము కావించుట నాకానందకరమగును. కాని నేనిందు విఫలమనోరథుడ నైతిని''

విష్ణుమిత్రుడు:—''మీయాశాభంగమునకర్థమేమికా గలదు? మీకుమార్తెవంటి సౌందర్యవతియు శ్రేష్ఠురాలును నగు కన్యదొరకుట దుర్లభము. అంతియేగాక మనలో నే యువతియును నేర్చియుండని గొప్పవిద్దెలను మీరామె కొసగి యున్నారు. శీఘ్రకాలములోనే మైత్రేయి విదుషీమణియు, వక్తయునై యామె పినతల్లియగు గార్గి యెంత ప్రసిద్ధయో యంత ప్రసిద్ధురాలు కాగలదని నాస్నేహితులతోనే ననేక పర్యాయములనియున్నాను. అట్టి విద్యా సంపన్నురాలికి పాత్ర సంఘటనము కష్టసాధ్యము కాగల్గునా? యువకులగు పండితులు మన నగరము నిండయున్నారు.''

మిత్రుడు:—''పాండిత్యము, సత్ప్రవర్తనముగలయువకులకు కఱవురాలేదు. మైత్రేయి వైవాహిక విషయికమైన

వాయూశాభంగమునకు కారణమదికాదు. నీవంతగా శ్లాఘించినట్టి మైత్రేయి విద్యయే యామె వివాహమున కడ్డుపడి నిల్చినది.''

యజ్ఞదత్తుడు:—''అదేట్లు ?''

మిత్రుడు:—''వైశంపాయనునుండి విడివడినప్పటినుండియు యాజ్ఞవల్క్యుడు నాతోకలసి నూతన్నయజుర్వేద సంగ్రహముచేయుటలో తత్పరుడై యున్న సంగతి మీరెఱిగియే యున్నారు. ఒకకొలదిమంది గ్రంథసంగ్రహ కార్యనిరతులుగా యింట ప్రతిదినము సమావేశమగుచుందురు. ఈసమ్మేళనములలో తఱచుగా మేము ముఖ్యకార్యమును వదలివేసి బ్రహ్మతత్త్వమును గురించిన విషయములను చర్చించుచుందుము ఈచర్చలలో గాఢముగ మునిగియుండునపుడు తఱచుగ నిద్రాహారములను మరచిపోవునంత మిక్కుటమగు నానందమును, జ్ఞానమును నపికలుగచేయుచున్నవి. ఈసంఘములకు గార్గి చాలసారులు వచ్చుచుండును. నాకుమాత్రైకు నామరదలిపై నమిత ప్రేమయని మీరెఱుగుదురు. ఎచటికిచటికి తెసపినతల్లి పోవునో యచటి కచటికెల్లయు నామె వెడలును. దేశముయొక్క సకలప్రాంతములనుండి విద్వాంసులను రప్పించినట్టి యామహాసభకు సైతమామె గార్గి వెంటనేగియుండెను. అయినను నామె గార్గిచెంత కూర్చుండగల్గలేదు.

ఆగొప్ప చదరముయొక్క దక్షిణపార్శ్వమున తక్కిన నారీ మణులతో కలసి కూర్చుండవలసినదయ్యెను. ఏలనన నా చౌకములో నంతరవలయమునందలి మహావిద్వాంసులగు నతిథులమధ్య గార్గి పీఠమనుర్చబడెను. అయినప్పటికి నాకుమా ర్తెనుగూర్చి నేను చెప్పునదిది. ఆమెవంటి లేఁబ్రాయపు కన్య క మేముచర్చించునట్టి విషయములనే మాత్రమైన స్పర్శము చేసికొన గల్గునని నేనిదివఱకెఱుగను. కాని యామె యిపుడీ విషయముల గుఱించి చర్చించుటతోడను, యోజించుట తోడను, దినమంతయు గడపుచుంట నే జూచుచున్నాను. ఆమెవివాహమున కియ్యదియే ప్రతిబంధకము.

విశ్వామిత్రుడు;—"మీపుత్రిక యిపుడు మీరువర్ణిం చిన మాదిరిగాక యన్యరీతిగా నెటులుండనేర్చును? పది నెనిమిదేండ్ల ప్రాయమున నామె వేదాంతియగుటయందొంత మాత్రము వింతలేదు. నేఁజెప్పిన భవిష్యత్తు నెఱవేఱుచుంట నేఁజూచుచున్నాను. ఆమె పినతల్లి గార్గివలె బ్రహ్మచారిణిగా నుండగోరునని మీ యుద్దేశమా?"

మిత్రుఁడు:—"చాలవఱకంతే. 'పిన్నమ్మ గార్గివలె నేను బ్రహ్మచర్యవ్రతమునైన పూనెద, మీరదిసాధ్యమగు నట్లు చేయగలరేని యాజ్ఞవల్క్యునినైన వివాహమాడెద ననియామెయనును, ఆమఖోత్సవ జరిగిన నాటనుండియు నీయ

భిప్రాయమామెలో దృఢముగ వేరూనినది. నావ్యాకులతకును నాటిసభకును గలసంబంధమిపుడు బోధపడినదిగదా ?"

యజ్ఞదత్తుడు:—"గ్రహించితిని. కాని మీకష్టము నాకు సరిగ నర్థమగుటలేదు. మీకుమారిక పాణిగ్రహణము చేయుటకు యాజ్ఞవల్క్యుడు మహానందముతో నంగీకరించునని నాకు తోచుచున్నది."

మైత్రేయి:—"నీవట్లనుకొనుటకు కారణము కేవలము యాజ్ఞవల్క్యుని కుటుంబ జీవనమును గూర్చి యెఱుగకుండుటయే. అతడు వివాహితుడనుమాట మాత్రము నీకు తెలియును. నాకు పూర్వమిత్రుడగు కాత్యుని కొమార్తనే యాజ్ఞవల్క్యుడు పెండ్లియాడెను. ఈయువతీమణి దాదాపు సర్వవిధముల యాజ్ఞవల్క్యునికి యోగ్యపత్నియైయున్నది. ఆయమ సుందరీలలామ గృహకార్యనిర్వహణమున మిక్కిలి నిపుణురాలు. ఒకమాటుచూచి, మాట్లాడినవారామెనెన్నడును మఱువజాలనంత మృదుమధుర స్వభావముకల సాధ్వి. ఎప్పుడైనను నేను యాజ్ఞవల్క్యునింటికేగినచో నామె లజ్జావినయ సహితమును, హృదయపూర్వకమును నగు భక్తితో గూడిన సుందరమందహాస విలసితవదనారవిందయై, మనుష్యరూపముననున్న దేవతయని భావింపకుండ నేనుండలేనట్లు చేయునట్టి మధురవాక్కులతో నన్ను మన్ననచేయును,

ఈయుత్తమ భార్యయందు యాజ్ఞవల్క్యునకు గాఢాను రాగము కలదు. అదినాకవగతమే. యాజ్ఞవల్క్యుడందుల కంగీకరించినను ద్వితీయపరిణయము ద్వారా యీసాంసారిక సౌఖ్యమునకు హానినాపాదించుటకే నాలోచింపజాల, అది యునుగాక నాబిడ్డ లేతది, యనుభవములేనిది, యామె యెల్లప్పుడు వివేకముగా ప్రవర్తించునని నేను నిశ్చయింపలేను"

విష్ణుమిత్రుడు:—"మీరు రమారమిసంతయు కాత్యాయనీదేవి వర్ణనముతో పరిపుచ్చినారు. ఇంక మీయభిప్రాయమేమో దయచేసి తెల్పెదరా ?"

మిత్రుడు—:చిఱునగవుతో "మన యువకపండితునికి కాత్యాయని దాదాపు సర్వవిధముల యోగ్యపత్నియనియనుటలో నామె యితర విషయములన్నిటియందు ప్రవీణురాలైనను వేదాంత విషయములయందామె కభిరుచి లేదని నాతాత్పర్యము. భర్తకు పరిచర్యచేయుట, శిశువులను జాగ్రతగ చూచుకొనుట మున్నగు కార్యములయందామె సర్వదాతత్పరమైయుండును. నాతనయకును, నామరదలికినిగలపాండిత్యయుతజిజ్ఞాస యామెకులేదు."

యజ్ఞదత్తుడు:—"అటులైన యాజ్ఞవల్క్యుని గృహమునందు మన మైత్రేయికి వలసినంత తావున్నదని నాకు తోచుచున్నది. అతని యానందములో కాత్యాయనీదేవి

పూరింపక విడిచిపెట్టిన భాగము ఏమి నింపివేయగలదు.”

మిత్రుడు:—“ఆభాగమును నింపుటయో, నింపక దాని వట్టియుంచుటయో, అది యాజ్ఞవల్క్యుని స్వంత వ్యాపారము. అన్యజనులాజోలికిఁబోనేల ?” చివరి వాక్యమునుచ్ఛరించుచునే మిత్రుడాగెను. మఱియు నొకానొక వైపునకు భయాన్వితుడై చూడఁదొడగెను. ఇంతకుముందు చాలసేపటి క్రిందనే యీపథికులు తిప్పలు, మెట్టలుకలిగి కొంతవఱకిఱుకటముగనున్న యరణ్యమార్గములో ప్రవేశించిరి. అటుపై కొన్ని నిమిషములు గడచిన మిత్రుడట్లు మాట్లాడుచుండగనే చుట్టును చక్కని చెట్లతో గూడియున్న యొక చిన్నకొనపై నొక యేకాంతవాసియాకారమును కనుగొనెను. అది ధ్యానసమాధిని మగ్నమైయున్న పురుషాకృతియనియు గమనింపగల్గెను. ఆపురుషవ్యక్తిని గుర్తింపగల్గుటకై ప్రయత్నించుచుండెను. ఇపుడా దిబ్బమీది వ్యక్తి యాజ్ఞవల్క్యుడేనని గుర్తించి తత్క్షణమె యాఋషి విపత్తులోనున్నాడని తెలిసికొనుటయే మిత్రుని గమనము నడ్డగించెను. మిక్కిలి పెద్దదైన వ్యాఘ్రమొకటి యాజ్ఞవల్క్యుని క్రూరచూపులతోఁజూచుచు నిశ్శబ్దముగా నడచి మెల్లమెల్లన నాతని సమీపించుచుండెను. ఆఋషి యింద్రియముల బాహ్య ప్రపంచము నుండి మరలించి నిశ్చలుడై యుండెను. శుభయంకరుడగు

బృహదారణ్యకోపనిషత్తు II, 4, IV, 4.

దుండ గీనిగుఱించి యతం డేమియు నెఱుగడు. వెంటనే మిత్రు డాయాపదను క్షత్రియులకగపఱచగా నొక్కక్షణములో వారిరువురును చెఱియొక బాణమును తీసి పులిపై పునకు గుఱి పెట్టి వేసిరి. ఆశరద్వయమా వ్యాఘ్రముయొక్క నేత్రద్వయ ములో గుచ్చుకొనిపోయి యాజంతువును కదలలేని దానిని జేసి వైచెను. వారు తిరిగి ప్రయోగించి మఱిరెండు బాణ ముల నాశార్దూల వక్షమున నాటిరి. మరుక్షణముననే వారు సాగి నేలఁబడిఁయున్న మృగము కడకేతెంచి దానిని ఖడ్గముల తో రెండుగా నఱికిరి. మరణకాలమునందా జంతువు పెట్టిన పెడబొబ్బచే ఋషికి ధ్యానభంగమైనందున నతడు కనులు తెఱచి చూచెను. ఒకదృష్టిపాతములో నటజరిగిన సమస్త వ్యవహారమును గ్రహించి యాజ్ఞవల్క్యుడత్యంత కృతజ్ఞత మై వృద్ధఋషియగు మిత్రుని పాదములనంటి, క్షత్రియవీరుల నాలింగనము చేసుకొనెను. వారుచేసినట్టి యాశ్చర్యకరమగు రక్షణకొరకు పదేపదే వారికి వందనము లర్పించెను. పరా క్రమ విశిష్టమును, బలీయమును నగు యోగ్ధరక్షణమున్నను యాచోట జాగుచేయుట చాల హానికరమని వారటనుండి మిత్రగతిని నగరము వైపునకు నడచిరి. అట్లుపోవుచు నొక్క రొక్కరు వరుసగా తమ తమ గృహముల సమీపమునకు రాగనే వీడ్కొని చనిరి.

———:0:———

ద్వితీయ ప్రకరణము.

ప్రథమప్రకరణములో చివరభాగమున నుల్లేఖింపబడిన సంఘటనము మిత్రుని వాంఛా పూర్తికి సూటిగ తోడ్పడదయ్యె. మిత్రుడు నీచస్వభావము కలవాడై యుండినచో యాజ్ఞవల్క్యుని ప్రాణముకాపాడినందుకు బహుమానముగా తన కల్లుడు కావలయునని తీర్మానించెడివాడే. ఆదినములలో దేశమునందు సాంఘికస్థితి యట్లుండెను. అటువంటి యనుకూల స్థితిగతులయందు సౌందర్యవతియు, విద్యావిశారదయు నగు వధువును వివాహితుడైయున్న పురుషునికి సైతము సమర్పించుట యక్రమముగ పరిగణింపబడెడిదికాదు. మఱియు నేపురుషునకు వధువునర్పింపబడెనో యాపురుషుడాదానమును స్వీకరించి సంప్రీతుడగుచుండెను. అది సామాన్య ప్రజల సంగతి. కాని మొదటి ప్రకరణమున చదివిన దానిని బట్టి మిత్రుడును, యాజ్ఞవల్క్యుడును నసాధారణపు రుషులని పాఠకులు గ్రహింపవలసియున్నది. కనుక యాజ్ఞవల్క్యునితో మైత్రేయి వివాహము సులభసాధ్యము కాకపోయెను. అయినప్పటికి పెద్దపులికథకు ఫలితముగా నీయిద్దరు మహాపురుషులమధ్య స్నేహబంధము దృఢతరమైయుంచెను. మఱియు

భాగ్యము వ్యవహార కారణమున నీయురుపురి కుటుంబములలోని స్త్రీలొకరి నొకరు సందర్శించు కొనుటయు తటస్థించెను. ఇందుమూలమున కాత్యాయని మైత్రేయిల కాంతరిక స్నేహ భావముదయించి క్రిబలసాగెను. నాకథను బాగుగా తెలిసి కొనుటకుగాను పాఠకులీ నారీమణులనుగూర్చి యిదివరకు తెలిసికొనిన దానికంటె నెక్కువగా తెలిసికొనవలసియున్నది. వారిరువురును దాదాపు సమవయస్కులు. కాత్యాయని మైత్రేయికంటె రెండు, మూడు సంవత్సరములు పెద్ద. కాని వారి ప్రకృతులు మాత్రము సాధారణముగ ప్రతి విషయ మునను పరస్పర వ్యతిరేకములు. ఈవ్యతిరేక స్వభావమే వారికొకరి యందొకరికి గాఢానురాగము కల్గుటకు మూల కారణమై నిలచినది. వారిరువురు నొకరి యందు లేనిదాని నొకరియందు చూచి యొకరిచే నొకరాకర్షింపబడిరి. కాత్యా యని హృదయము ప్రేమపూరితము. ప్రేమింపదగిన వస్తువు కనుబడుట యొకటియే కావలయును. ఆమె హృదయమున ప్రేమరసము పొంగి పొరలును. ఆమె మిక్కుటమైన భావో ద్రేకము కలదై యుండెను. ప్రేమాస్పదమగు వస్తువు లభించ గనే యామె మోము నవ్వులవెలుగులతో తేజరిల్లెడిది. విచార కరమగు విషయమును చూచినను, వినినను తత్క్షణమే యామె నేత్రములశ్రుపూర్ణములయ్యెడివి. ఆయమ మనరపోక మాదిరి చంచలనయనయు, గాంభీర్యము లేనిదియునై

యుండెను. కథలు వినుటలోడను, వినోదవ్యవహారము లోడను నామె ఘంటల కొలది కాలముగడపగలిగియుండెను. కాని తన భర్తగారు విచారించెడు గభీరవిషయములనుగూర్చి కొంచెము నేపైనను శ్రద్ధచూపజాలకుండెను. అయినను నామె దృఢమగు కర్తవ్యనిష్ఠయు, గాఢమగు పతిభక్తియు, తన యిద్దరు శిశువులయెడను కోమలమగు ప్రేమయు కలదై యుండెను. ఆమె దినమంతయు భర్తకు సౌఖ్యములొడ గూర్చుటయందును, శిశువులను సంరక్షించుటయందును గడపుచుండెను. క్రమమునకు, పారిశుధ్యమునకు నామె గృహమాదర్శ గృహమైయుండెను. మైత్రేయి పవిత్రతనమన్నచో యిపుడు వర్ణింపబడిన వర్తనమునకనే విషయములలో సంపూర్ణవ్యతిరేకముగనుండెను. ఆమె నిక్కముగా ప్రేమింప శక్తిగలదై యుండెను, కాని యామె ప్రేమకు పాత్రులైనవారే కొందరో యేర్చుకొనబడినవారలై యుండిరి. ఆమె నేత్రములు, శ్రోత్రములు, లోపలికి మరల్చబడియుండుటచే బాహ్యజగమునందలి దృశ్యములును, శబ్దములును మనోహరములైనవి కాని, వికృతములైనవి కాని యామె హృదయమును సుళువుగా కదలింపజాలెడివికావు, ఈడునకు మించిన గాంభీర్యమును, నేకాగ్రతను నామె ముఖము ప్రదర్శించుచుండెను. సామాన్యముగ స్త్రీలకానందదాయకములగు వినోదములు,

సంభాషణలు, కథలు నామె కసహ్యములై యుండలేదు. కాని వానిచేత నామె దీర్ఘకాల మాకర్షింప బడెడిది కాదు. అగాధవిషయములను ముఖ్యముగా తత్త్వవిచార సంబాధమైన విషయములను చదువుచు, మననముచేయుచు చాల సమయము నామె గడపుచుండెను. తన తండ్రియింట గృహ కార్యములందు తానెంతవరకు పాల్గొను టవసరమనుకొనినదంతవరకు పనులు చేయుచుండెడిది. కాని యదార్థముసకట్టి పనులయందామె కిష్టములేకుండెను. అయినప్పటికిని నేనీ వఱకే తెల్పినట్లు వ్యతిరేక స్వభావములుకల యీ యిరువురు నామినులమధ్యను గాఢమైన మైత్రి వర్ధిల్లసాగెను. ముఖ్యముగా కాత్యాయనికి మైత్రేయిపై ననుకొనదగిన రీతిగనే వెత్తిప్రేమ కలిగినది. మైత్రేయిని సంఘర్షించుటామె యానందములలో నొకటిమైపోయెను. మైత్రేయిని విడిచి పెట్టుట మిక్కిలి పెద్దబాధగా పరిణమించినది. ఒకనాడు మైత్రేయీ కాత్యాయనులమధ్య నీక్రిందిరిగా సంభాషణము జరిగినది.

కాత్యాయని:—"నీకు పెండ్లియైనచో నా సంగతి యేమగునాయని నేను తఱచుగా విచారించుచుండును. నా యిద్దరు చెల్లెండ్రపెండ్లి నాకొక పరీక్షయై పరగినది. కాని వారిని విడిచియుండు టిప్పుడిప్పుడే భరింపదగిన స్థితికివచ్చినది. నీకు దూరమగుటమాత్రము నాకు ప్రాణహాని నాపాదింప

వచ్చును"

మైత్రేయి;—"నన్ను విడువవలసివచ్చునని నీవెన్నడు ననుకొనవద్దు. మనమెప్పటికిని వేఱుకాము!

కాత్యాయని;—"నీ భావమేమి? నాయింటికి దాపుగ నుండు వారితో నీవివాహము గనుకఱుగు చేని మనము తరచుగా కలిసికొనుచుండగలము. కాని నీగృహము నాకు సమీపమున నుండునని నేనెట్లు లాశింపనేర్తును?"

మైత్రేయి:—"నేనసలు పెండ్లిచేసుకొనదనని నీకెట్లు తెలియును?"

కాత్యాయని;—"నిజా? నీవు పెండ్లిలేకుండ నుండెదవా? ఈ యభిప్రాయమే విచిత్రాభిప్రాయము. నీ కరగ్రహణమున గనేకులు ప్రయత్నించెదరు"

మైత్రేయి;—"వారియందొకరికిని నేను ప్రోత్సాహముఁ గలిగింపకున్న నేమగును?"

కాత్యాయని:—"ఎందుకు? నీవు బ్రహ్మచారిణిగా నుండనభిలషింతువా? నేనీ యభ్యాసమును మెచ్చను. నా కీజాతికి గృహాస్థజీవనమే యుక్తమైనది."

మైత్రేయి;—"స్త్రీలకేకాదు పురుషులకు సైతము గృహస్థజీవనమే యుక్తమైనది. కాని 'గృహస్థాశ్రమము స్త్రీలకర్హమైనది' అనుటలో నారిజాతికి గృహస్థాశ్రమము

విశావేరు కర్తవ్యములు లేవని జనుల యభిప్రాయమైనట్లు దోచెడిని.

కాత్యాయని;—ఇంక నేమికర్తవ్యములను స్త్రీ కల్గి యుండగల్గును? మతధర్మములా? అవి గృహస్థధర్మమునందే యిమిడియున్నవి. హోమాదులకు సహాయపడుట, దేవత లనుస్తుతించుట, వ్రతోపవాసాదులు సల్పుట వివాహితమైన ప్రతి స్త్రీకిని కర్తవ్యములై యున్నవి.''

మైత్రేయి;—'' ఇంతకుమించిన కర్తవ్యములే? లేవని నీవు తలంపగలవా? ఆత్మజ్ఞాన సంపాదనమొక ముఖ్యకర్తవ్యము కాదా?''

కాత్యాయని;—'' ఔను, అది పండితులయొక్క కర్తవ్యము కాని యెంతమంది స్త్రీలు పండితలై యున్నారు? కేవలము మీ పినతల్లిగారివంటి నారీమణులు మాత్రమే యన్వేషణమును, ఆత్మజ్ఞానోపార్జనకు చాలినంత శ్రమచేయ గల సమర్థతను, సమయమును కల్గియున్నారు. అది ముఖ్యముగ పురుషుల కర్తవ్యమైయున్నది.''

మైత్రేయి;—'' ఆత్మ పురుషులయందే యున్నదా? స్త్రీలయందుకూడ లేదా?''

కాత్యాయని:—(నవ్వుచు) "నిశ్చయముగా స్త్రీల యందును నాత్మకలదు. అట్లుకాకున్న మనమెట్లు చూడ గలము? వినగలము? గ్రహింపగలము?"

మైత్రేయి;—ఆయాత్మ స్త్రీపురుషులలో సమానముగ నున్నదా? లేక పురుషులలో స్త్రీలలోకంటె నెక్కువగ నున్నదా?"

కాత్యాయని:—(మరల నవ్వుచు) "ఇరువురిలోను సమానముగనే యున్నది. ఈవిషయమున స్త్రీపురుష తారతమ్యములేదు."

మైత్రేయి;—"ఆత్మజ్ఞానములేక మోక్షప్రాప్తి లేదు కదా? యాజ్ఞవల్క్యుని పత్ని నావలన నీసంగతిని నేర్చుకొన నావశ్యము లేదుగదా?"

కాత్యాయని;—"లేదు. నేనీ సంగతినిగూర్చికూడ వినియుంటిని."

మైత్రేయి;—"అగుచో పురుషులకుగాని స్త్రీలకు గాని పొందదగినది మోక్షమనుమాటయును సత్యమేగదా?"

కాత్యాయని;—"ఔను దీనింగూర్చి సందేహమేమి యులేదు."

మైత్రేయి;—" అట్లైన మోక్షమునుగూర్చి స్త్రీల కింత విస్మరించేమిటికి! జ్ఞానాన్వేషణము పురుషులయొక్క ప్రత్యేక కర్తవ్యమని స్త్రీలేల తలంపవలయును! స్త్రీలు తప్ప కుండ గృహకృత్యములయెడ శ్రద్ధ వహింపవలసినదే. పురుషులు లౌకికకర్మల నాచరించుచున్నను మోక్షము గమ్యస్థాన మనుమాట మఱువకుందురు. స్త్రీలో తమగృహకృత్యము లనుముగించి తాము చేయవలసినదంతయు పూర్తియైనదని తలంతురు ఇంతకంటెను ఆత్మవిస్మృతి పెరిగిపోగలుగునా!

కాత్యాయని:—"ప్రియమైనదానా? నీవుచెప్పినది కేవలము సత్యము. నీమాటలు నాకన్నులను విప్పుచున్నట్లున్నవి. స్త్రీ పురుష తారతమ్యము కొంతవఱకు లౌకికకార్యములను విభజించుటయందే వినియోగపడునుగాని ఆత్మవిషయమున భేదవాదము నాపాదింపదు ఒకటుంభుండాత్మనే యున్నిటి లోనున్నదని నేను వినియుంటిని. కావున నాత్మజ్ఞానార్జనకై, మోక్షపదవికై శ్రమపడుట స్త్రీకిని, పురుషునికిని యిరువురికిని సమానకర్తవ్యము. నీవు సుకలీకత్యమును నాకు విశదపఱచినవి. చాలకాలము క్రిందటనే నాపెనిమిటి నాకిది యంతయు బోధించియుండెను. కాని నేనప్పుడాయన చెప్పినది గ్రహింపలేదు. గొప్పవిషయములనుగూర్చిన జ్ఞానమును సంపాదింపకపోవుట స్త్రీలయొక్క స్వయంకృతాపరాధ

మని నేనిపుడు కనుగొంటిని. ఈసందర్భమున నేను విశేషముగా నిందాస్పదురాలనై యున్నాను. ఏమన నాకుగల యువకాశయములు ఘనతైనవి. ఐనను నేనేమియు చేయుటలేదు.''

మైత్రేయి:—''నీ వెంతేని యదృష్టవంతురాలవు అనేక పుణ్యజన్మలయందార్జించిన సుకృతవిశేషముచేత నీకట్టి భర్తలభించినాడు. నారీసంఘము ముఖ్యముగా స్వయంవర వివాహమున కధికారముకలిగియున్న గొప్ప తెగలలోని నారీజనము ధనికులును, ఆమోద ప్రమోదా సక్తులునగు యువకులనే తమజీవితభాగస్వాములనుగా నెన్నుకొనుటఁజూడ నాకద్భుతముగనుండును. నీనాథునిఁబోలిన విద్వాంసులు, చింతాశీలురు, ఋషితుల్యులు, మోక్షమార్గములో సహాయపడజాలినవారునగు పురుషవర్యులనువారేల వెదకికొనకూడదు.'' వారిసంభాషణ మీస్థితికివచ్చుసరికి కాత్యాయనీదేవి సేవకుడు పల్లకిలో ప్రవేశించి స్త్రీలయెదుటికిరా ననుజ్ఞ పొంది కాత్యాయనితో నిట్లుచెప్పెను. ''అమ్మగారూ.! తమ బిడ్డలును, దాదియును తమరు చాలసేపు గృహమునకు దూరమైయున్నారని తలంచుచున్నారు. వెంటనే తిరిగి రాగోరుచున్నారు. దాదాపు పగలంతయుగడచినది. మీపల్లకీ సిద్ధముగనున్నది. ఏమియాజ్ఞాపించెదరు?''

ఈమాటలు వినుచునే కాత్యాయని లేచెను. అధ్యా

త్మిక విషయములనుగూర్చి సంభాషించుటయందంత దీర్ఘకాలము నామెగడపుటకిదియే మొదటిసారి. ఇపుడు బిడ్డలనుగూర్చిన వివరణమును గృహమునందు తనజాగ్రత్తను, తన నిర్ణీతినిగోరెడు వివిధకార్యములను గూర్చిన తలంపును నామె సకలంతపెట్టగా మిత్రుని గృహమునందలి స్నేహితులకడ త్వరత్వరగా శెలవుగైకొని భృత్యరక్షణములో కాత్యాయని శీఘ్రముగా స్వగృహముం జేరెను.

ఇంటిపనులలో 'మునిగియున్నను, మైత్రేయితో జరిగిన ముఖ్యమైన సంభాషణనుగూర్చి యామె తలంచుకొనకుండ మండలేదయ్యె. ఆసంభాషణయందలి ధ్యానపూర్ణమగు భాగము మాత్రము క్రమక్రమముగా మఱువఁబడి మబ్బుక్రమ్మి నట్లుండెను. కాత్యాయనీదేవి మనస్సు మాటిమాటికిని మైత్రేయి యుత్తమజాతి స్త్రీలవరాన్వేషణము సాధారణముగ మంచిదిగ లేదని నిందించుటయు, తనభర్తను హృదయపూర్వకముగా ప్రశంసించుటయు జ్ఞాపకమునకు తేసాగెను. మైత్రేయి వివాహమాడనొల్లమికిని, మిత్రపరివారమునందలి స్త్రీలు వివాహమునందు మైత్రేయికిఁగల విరక్తినిగూర్చి చెప్పినదానికిని, వరాన్వేషణాది విషయములను గుఱించి మైత్రేయి చెప్పినదానికిని యామెముడిపెట్టెను. 'ఇదంతయు నామె కిట్లుతోఁచసాగెను. నాభర్తకు నేను భార్యయగుట

ఈ మైత్రేయిన్ సంతసింపజేయుట సంభవమా!, [illegible]! అట్టిమొక్కటి తోడ నిదాంపత్యము కాగలదా!, ఋషులకు మైత్రిని ప్రసాదించుటలో వారొకరికొకరెంత సహాయముచేసికొన గలరు! నేను యాజ్ఞవల్క్యునకింకరూత్రము తగనిదియో గ్రహించుచున్నను. కాని మైత్రేయియా యాజ్ఞవల్క్యుల వివాహమొక ప్పటికి సంభవముకావచ్చును. కాని యిప్పుడసంభవము అను కొనినంత కాలము నీభావములు కొనలుసాగినవి. అయినప్ప టికిని కొన్ని నిశ్చితములైన సూచనలనుబట్టి కొన్ని తావులలో నీదాంపత్యము తప్పకుండ సంభవమగుననియు, నీసంభవత వృద్ధిచేయుటగినదికాదననియు భావింపబడినదని యామె తను గొనినప్పుడు మాత్రమామె మనంబున తీవ్రమైనపోరాట మొకటిమొదలిడెను. ఈపోరాటముయొక్క నైజమెట్టిదో వర్ణించుటకంటె నూహించుకొనుటయే మంచిది. ఈపోరా టమువలన నామెకు కొన్నిదినములును, వారములును కలతచే నెమ్మదియే లేకపోయెను. కాని తుదకీపోరాటమున నామె యాత్మకు విజయముచేకూరినది. ఆవిజయమెంత పూర్ణమైన దో, యెంతదివ్యమైనదో యామెయొక్క తరువాతి చరిత్ర మునుబట్టి తెల్లముకాగలదు. ఇంతవరకు నీవిషయము నామె యెవరితో మాటలాడునప్పుడుదహరించియుండలేదు. కాని పెద్దవారికథగాటినుండియు నిద్దరు పెద్దముత్తవ్వలు తానెట్లు గనినామెకుతప్పకుండ తనకుత్తరము చూచునప్పుడును, చాలసేపు

సంభాషించుటయు, కని పెట్టుచు నేయుండెను. అయిద్దఱును యాజ్ఞవల్క్యుని ప్రాణములంగా పాడిన క్షత్రియులేకాని జీవి తమువరకునుగారు. ఒకనాడు విశ్వామిత్రునితో గదిలో చాల సేపుండుటను జూచియు కొన్ని గుఱుతులవలన జరిగిన సంభాషణ మైత్రేయికి సంబంధించినదని యూహించియు వారి సంభాషణముయొక్క తాత్పర్యమునుగూర్చి యామె యాజ్ఞవల్క్యునడిగెను. అటుపై భార్యాభర్తలమధ్య పెద్దసంవాదమునడచినది. అందులో కొంతభాగము వినుమువినెదము.

యాజ్ఞవల్క్యుడు:—"ఎంతవింత! ఇందునుగూర్చి నీ కభ్యంతరములేదా!"

కాత్యాయని:—"అభ్యంతరమునకు నాకు చాలదూరము. నేను తెల్లముగా తెల్పుచున్నాను వినుడు. అట్లు జరిగినచో నేనెంతయో సంతసింతును. మీరందుకొప్పుకొనక పోయినచో నాకు దుఃఖము సైతమొదవును."

యాజ్ఞవల్క్యుడు:— "నీకామెపై నసూయ కలుగదా!"

కాత్యాయని:—"మీకు నాపైనున్న యగాధప్రేమ విషయమున నాకుశంకకల్గినట్లైన నాకసూయ కలుగవచ్చును. ప్రస్తుతస్థితినిబట్టి నాకసూయలేదు."

యాజ్ఞవల్క్యుడు:—"కాలక్రమమున నీకంటె హెచ్చుగానే నామెను ప్రేమింపకుండనుండుననని నీకెట్లు తెలియును?"

కాత్యాయని:—"ఆమెనుఁగూర్చి మీకుఁగలచిత్తవృత్తులను గుఱించి మీరు నాకు తేటగా తెలియపఱచినారు."

యాజ్ఞవల్క్యుడు:—"అవిక్రమముగ మాఱిపోవచ్చును. అవి ప్రగాఢములుగా పరిణమింపవచ్చును."

కాత్యాయని:—"ఆపరివర్తనమునకు నేను సంసిద్ధనై యున్నాను. ఆమార్పు కలిగిన యెడల నాకన్యాయము చేయబడినదని నేను నొచ్చుకొనను, ఆమె నాకంటె నెక్కువగా ప్రేమింపబడనర్హురాలు. మఱియు వారిని, వీరిని ప్రేమించుట యన వారికొఱకు, వీరికొఱకుగాక యందఱిలోనున్నట్టి యాసంపూర్ణునికొఱకని మీరు చాలమారులు చెప్పియున్నారు. దుర్గ్రాహ్యములగు నీగూఢవిషయములను నేనర్థము చేసికొనలేనని మీకు తెలియును. కాని యిటీవల నాలో కలిగిన పోరాటములు మీపెం భార్యనైన నేను క్షుద్రములగు స్వార్థపరతను చెందిన చిత్తవృత్తులను జయింపవలయునను నిశ్చయమును కలుగఁజేసినవి. ఐనను నీవిషయమున నామనస్సులోనున్న వాస్తవభావమేమనగా రెండవభార్యను పెండ్లియాడినను మీరామెను నాకంటె హెచ్చుగా ప్రేమింపలేరనియే."

యాజ్ఞవల్క్యుడు:—(మందహాసముతో) నీవు ప్రేమింపబడుటనుగూర్చి నీకున్న విశ్వాసము మితిలేనిదై యున్నది. నా చేతనగునప్పటికిని నేనివిశ్వాసమును చలింపఁజేయను."

చిట్టచివరి నిర్ధారణము చేయబడులోపల ఏమాదిరి సంభాషణములు భార్యాభర్తలనడుమ నన్నివి జరిగినవి. * సంవాదములలో యాజ్ఞవల్క్యుడు ద్వితీయకళత్రమునుకొనఁగోరుటకంటెను కాత్యాయనీదేవి సవతిని సంపాదించుటకెక్కువకోరికతోనుండినట్లు తెలియబడును. ఆమెయొక విచిత్ర స్త్రీయైయుండును, నేనామెను తప్పక నిందింపవలసి యున్నది. నాల్గువేలసంవత్సరములు నాపై ప్రసరింపజేసిన వెలుతురులో రెండవభార్యాపరిగ్రహముచేసినందుకు యాజ్ఞవల్క్యునినే సంతకంటె నెక్కుడుగ నిందింపవలసియున్నది. కాని మనమాయనయెట్లుండెనో, యెట్లుతలచెనో యాసందర్భములను గమనింపవలయును. అదియే నేజేసినప్రయత్నము.

---

* బృహదారణ్యకోపనిషత్తు II, 4, IV, 4.

తృతీయ ప్రకరణము

తృతీయ, చతుర్థ ప్రకరణములు రెండింటిలో నంత టను గొలదిగ చర్చింపబడు తత్త్వవిచారణ సంబంధములగు విచారణలకు పాఠకులు సిద్ధపడియుండవలయును. ఎవరికి వేదాంతిచర్చయందిష్టముండదో వారీరెండు ప్రకరణములను వదలిపెట్టి యుత్తరకథకొఱకు తరువాతి ప్రకరణములను చదువవచ్చును. కాని యీ తుమ్మప్రకరణములలో మధ్య మధ్య యాజ్ఞవల్క్యుని యిరువుర భార్యల స్వభావములను తెలుపునట్టి ప్రస్తావములు కలవు. అయ్యవితత్త్వ విచారమని వదలిపెట్టినవారికి సైతము సంతోషము నొదవింపగలవు. మైత్రేయి వివాహానంతరమున కొంచము మించొక పక్షముదినములు గడచినపిమ్మట నొకసాయంకాలమున యాజ్ఞవల్క్యుడు తన యింట నొకగదిలో భార్యలిరువురితోడం గూర్చుండి యుండె ను. ఆగదినాయనతపోగృహమని పిలుచువాడు. ఈపేరును బట్టి యాగదియెందుకు నిర్ణీతమైయుండినదో యూహించు కొనవచ్చును. సాయంకాల బలినమర్పణమపుడే సమాప్త మైనది. దైవపీఠమునుండి లేచిన ధూమముతోడను, ధూప వాసనతోడను గృహామింకను నిండియేయుండెను. ఐనను తపోగృహము మంచి వాయుప్రసారముకల యిల్లగుటచేత

పొగవెంటనేపోయి గమ్యస్థానమగు గగనమును చేరెను. అగ్ని యందున్నవారు మువ్వురును పొగవదలిపోవుటకై యాతురత తో నిరీక్షించుచున్నట్లుండిరి. దేవతలకు చెల్లింపవలసిన దానిని చెల్లించుటకు వారిష్టములేనివారుకారు. యాజ్ఞవల్క్య మునికి దేవతలనుగూర్చి కఠినభావములున్నప్పటికిని * వారు సమయము తప్పకుండ క్రమముగా బలిసమర్పణముచేయు చుండిరి. కాని వారట్టి కర్మకలాపములతో తృప్తినొందియుండ లేదు. దేవతలను (వైదికదేవతలను అనగా ప్రకృతిశక్తులగు పర్జన్యాదులను) తృప్తిపఱచినపిదప బలులు దేనికొఱకో యట్టియాత్మవైపునకు దృష్టిసారించిరి. చూచుటకును, తాకు టకును, వలనుపడని యావస్తువులోనే తమతృప్తినివారన్వే షించినారు. సంభాషణమును మైత్రేయియే యుపక్రమించి నది.

మైత్రేయి:—"ఆవిషయమును నేడు తప్పకుండ విచా రింపవలయును."

కాత్యాయని:—"ఏవిషయము! తప్పకయని నొక్కి వక్కాణించుటలో నీయుద్దేశమేమి!"

యాజ్ఞవల్క్యుడు:— "ఆత్మయొక్క యేకత్వమును గుఱించిన వివరణమును మైత్రేయికోరును. ఆవిషయమును చర్చింపుమని యామె పెండ్లియైనప్పటినుండియు నడుగుచున్నది.

---

* బృహదారణ్యకోపనిషత్తు I-4-10

కాని యే దేనొక కారణాంతరముచేత నట్లుజరుగలేదు. తప్పక యనినొక్క చెప్పుటకది యే హేతువు.''

కాత్యాయని:—''ఆత్మయనగా నేమియను ప్రశ్నను ముందుగా నేలచర్చింపరాదు ? ఆత్మయొక్క యేకత్వమును గూర్చి పిదప చర్చింపనగును.''

మైత్రేయి:—''ఈవిషయమున ప్రశ్నింపవలసిన యవసరము నాకు లేదు.''

కాత్యాయని:—''కాని నాకవసరము. ఆత్మయననే మిూ చెప్పుము ?''

యాజ్ఞవల్క్యుడు:—''నీవప్రశ్నకు నీస్వంతసమాధానము చెప్పుటకేల యత్నింపకూడదు.''

కాత్యాయని:—ఆత్మయనగా ప్రాణముకలదియని నా యభిప్రాయము.''

యాజ్ఞవల్క్యుడు:—''ప్రాణమననేమి ? దానికృత్యము లెట్టివి ? అనగా ప్రాణముకలవారమైనందుకు మనమేమిచేయుదుము ?''

కాత్యాయని:—''ప్రాణముకలవారమైనందున మన ముచ్ఛ్వాస నిశ్వాసములు చేయుచున్నాము.''

యాజ్ఞవల్క్యుడు:—"తినుట, త్రాగుట, జీర్ణముచేసి కొనుట మున్నగునవికూడ ప్రాణధర్మములే."

కాత్యాయని:—"అట్లైన నాత్మయనగానూపిరిం చునది, తినునది, త్రాగునది, జీర్ణముచేసికొనునది యిట్టివేలుగు నిత రకార్యములు చేయునదియని తెలిసినది."

యాజ్ఞవల్క్యుడు:—"కాని యిట్లూహింపుము. నీవు ఆత్మయని దేనిని భావించుచున్నావో దానికి సుఖము, దుఃఖ ము తెలియదనుకొనుము. అట్టిదానిని నీవాత్మయని పిలు తువా?

కాత్యాయని:—"అట్టిదాని ప్రాణియని మాత్రము నేనెంతును. అది యాత్మకాదు."

యాజ్ఞవల్క్యుడు:—"అటులేని యాత్మను గూర్చి నీవు తెల్పిన వివరణము సరియైనదికాదని నీవు గ్రహింతువు."

కాత్యాయని:—"ఎఱుకలేనిదాని నాత్మయని నేను పిలువజాలను."

యాజ్ఞవల్క్యుడు:—"ఎఱుకయనగ నేమి?"

కాత్యాయని:—"ఎఱుకయనగా తెలిసికొనుట."

యాజ్ఞవల్క్యుడు:—" తెలిసికొనుట కుదాహరణము నిమ్ము."

కాత్యాయని:—" నేను మిమ్ములను, మైత్రేయిని చూచుట, మీరు చెప్పునదివినుట యిందుకుదాహరణము."

యాజ్ఞవల్క్యుడు:—" నీవిపుడేమి చూచుచున్నావో యద్దాని నెల్లపుడును చూతువా? ఇపుడు వినుచున్నదాని నెల్ల పుడును వినెదవా?"

కాత్యాయని:—" లేదు. నాకన్నులను మూసికొని నను, నేనిటనుండి దూరముగపోయినను మిమ్ములను చూడ జాలను. మీరు మాటలాడకూరకుండినను, నేను నాచెవు లను మూసికొనినను వినజాలను."

యాజ్ఞవల్క్యుడు:—" కాని యపుడుసైతము నీవు తెలిసికొనుచునే యుందువు."

కాత్యాయని:—" ఔను"

యాజ్ఞవల్క్యుడు:—" పంచేంద్రియముల కార్యము లాకట్టువడినపుడుగూడ తెలిసికొనుట జరుగుచునే యుండును గదా!"

కాత్యాయని:—"ఔను. అట్లే జరుగుచుండును."

యాజ్ఞవల్క్యుడు:—"మన మెప్పుడేమి తెలిసికొంటు ము! తెలిసికొనుటకు ఎవరు! లేక ఏది! విషయమగును."

కాత్యాయని:—"అపుడు మనలను మనమే తెలిసి కొందుము."

యాజ్ఞవల్క్యుడు:—"తెలిసికొనుట యనగా మన లను తెలిసికొనుటయే యని తేలినది."

కాత్యాయని:—"మనలను తెలిసికొనుటమాత్రమే కాదు, ఇంద్రియ సంబంధములగు వానిని తెలిసికొను టయే."

యాజ్ఞవల్క్యుడు;—"ఇంద్రియ సంబంధములగు నవి తెలియబడనప్పుడుకూడ తెలిసికొనుట జరుగుచునేయుం డునని నీవు చెప్పినావుగదా!"

కాత్యాయని:—"ఔను. నేనట్లుచెప్పినాను."

యాజ్ఞవల్క్యుడు:—"మనలను మనము తెలిసికొను టయనది తెలిసికొనుట కావశ్యకమైనది. అదిలేకుండ తెలి సికొనుటనునది యుండనేరదు."

కాత్యాయని:—"నేను దీనిని సరిగ గ్రహింపలేదు. తెలిసికొనుటనునది కొన్నివేళల నింద్రియ సంబంధము లేక

కానిని కొన్నివేళల నాత్మను తెలిసికొనుచుండును. మన ముకప్పడింద్రియ సంబంధములగువానిని, నొకప్పుడు మన లను మనమును తెలిసికొందుము.''

మైత్రేయి:—'' ఇంద్రియ సంబంధములగు విషయములను తెలిసికొనునపుడు మనలను మనము తెలిసికొనుట లేదా!''

కాత్యాయని:—'' మనమెట్లు తెలిసికొనవచ్చును తెలిసికొనకనుపోవచ్చును.''

మైత్రేయి.—'' మనము తప్పకుండ తెలిసికొనెదము నేనీమునిని చూచునపుడు నేను చూచుచున్నానని నేను తల పకుండ నుండలేను.,'

కాత్యాయని.—'' ఏమాదిరిచూపు నీవుచూతువో నేనెఱుగనుగాని నామట్టుకు నేనాయనను చూచునప్పుడు నన్ను నేను సంపూర్ణముగ మఱచిపోదును.''

ఈ చివరిమాటకు ముని నవ్వకుండ నుండలేకపోయెను. కాత్యాయనీదేవియొక్క తనను మఱపించునట్టి ప్రేమయే యాజ్ఞవల్క్యుని కామెపైగల మోహమునకు కారణము. ఐనను నతనికి మైత్రేయికి తనయందుగల నిష్కపట భక్తి యందును, గౌరవమునందును గాఢమగు విశ్వాసముకూడ

కలదు. మైత్రేయి యేమిచేసినను నాత్మజ్ఞానముతో కూడ గొనియే చేసెను. ఆమె పూర్ణప్రబుద్ధాత్మయై యుండెను. కాత్యాయనీదేవి తనను గూర్చి యాలోచించుకొనుటకిపుడే మొదలిడినది. అయినను వారలసంభాషణమే విఘ్నము లేకుండ జరుగుచునే యుండెను.

యాజ్ఞవల్క్యుడు:—"మంచిది. కాత్యాయనీ! నీవు కేవలము నిన్నే తెలిసికొనునపుడు ఇంద్రియ సంబంధములగు విషయములను తెలిసికొనకుండ నుండునపుడు, ఇంద్రియ సంబంధములగునవి నీకు జ్ఞాపకముండునా?"

కాత్యాయని;—"ఔను. నాకొకప్పుడు జ్ఞాపకముండును."

యాజ్ఞవల్క్యుడు;—"ఒకప్పుడా విషయములను నీ వెఱిగియున్నట్లు నీకు జ్ఞాపకముండునుకాదా?

కాత్యాయని;—"ఔను. నేనొకప్పుడు వాని నెఱిగి యున్నట్లే జ్ఞాపకముండును."

యాజ్ఞవల్క్యుడు;—"అనగా నీయాత్మ వాని నెఱిగి యున్నట్లు నీకు జ్ఞాపకముండును."

కాత్యాయని;—"ఔను."

యాజ్ఞవల్క్యుడు;—" అదియెట్లు? నీవెఱుగనిదానిని నీవు జ్ఞాపకముంచుకొనుటెట్లు?"

కాత్యాయని;—" నేనెఱుగనిదా? నేనేదియెఱుగను?

మైత్రేయి;—" ఇంద్రియ విషయములను తెలిసికొనునపుడు కొన్ని వేళల నా యాత్మను తెలిసికొనుట లేదనియు, మునిని జూచునపుడు నన్ను నేను మఱచిపోదుననియు నీవన లేదా?"

కాత్యాయని,—" ఔను. అంటిని. ఇంద్రియ విషయములను తెలిసికొనుటలో కొన్ని సమయములందు నన్ను నేను జ్ఞాపకముంచుకొందునని చెప్పినచో నందు పరస్పర విరుద్ధమేమి కలదు?"

మైత్రేయి;—" ఎవ్వరు నెఱుగనిదాని నెవరును జ్ఞాపకమునకు తెచ్చుకొననేరరు. తిరిగి జ్ఞప్తికి తెచ్చుకొనుట యనునది కేవలము తెలిసికొనెడు తెలివియొక్క పునఃప్రకాశము"

కాత్యాయని;—" ఇంద్రియవిషయముల నెఱుగుటలో వానిని నేనెఱుగుచున్నానని నన్ను నేనెఱిగియుండనిచో, ఇంద్రియముల నెఱిగితినని నన్ను నేను జ్ఞాపకము చేసుకొనుట యసంభవమని నీయభిప్రాయమా?

మైత్రేయి:—"ఔను. అదియు నాయభిప్రాయము ఇంద్రియ విషయములను జ్ఞాపకముంచుకొనుటలో వానినెఱుగుదువని నిన్ను నీవు జ్ఞాపకముంచుకొనుచున్నావు. కావున వానినెఱుగుదానవని నిన్ను నీవెఱిగి సోయుంటివని ఋజువైనది."

కాత్యాయని:—"ఓహో! నేగ్రహించినాను. కాని యిదిగొంచెము వింతవిషయమే. దీనినిగూర్చి సొక్కవగా విచారించిననేగాని నేను కడకీవిషయముపై నామనస్సును చొప్పింపజాలను. నేను నీతర్కముతో కారసిల్లనేరను. కాని నీవనినట్లు తెలివియొక్క ప్రతికార్యమునందును మనలను మనము తెలిసికొనుచున్నప్పటికిని నేను చూచుచున్నాను, నేను వినుచున్నాను యని మనమెల్లప్పుడు ననుకొనుట లేదే"

మైత్రేయి;—"నిజమే. మనమీమాటల ననుకొనము. కాని మన యెఱుకయందీభావము సదా ప్రత్యక్షముగనుండును. ఎంతమందముగ, నెంతయసంపూర్ణముగ నుండిననుసరే ఆత్మజ్ఞానములేక మఱియొక జ్ఞానముండనే యుండదు. అని నావివాహమునకు పూర్వమీముని నా తండ్రిగారియింట చెప్పుచుండగా నేననేకసార్లు వినియున్నాను.

కాత్యాయని;—" నేనుకూడ వారినుండి యిదియంత యువినియుంటిని. కాని యర్థము చేసికొనియుండలేదు. నా కర్థము తెలిసినప్పటికిని దీనికిని మన సంభాషణమునందలి ముఖ్యాంశమునకును సంబంధమేమో యిప్పటికిని నేను గ్రహింపలేదు."

మైత్రేయి:—" సంబంధమిది. రెండవసారి యాత్మ వివరణము చెల్పినపిమ్మట నీవు ఆత్మ యింద్రియ విషయము లనో, లేక లినను కానో తెలుసుకొనునని చెప్పితివి. ఆత్మను తెలుసుకొనుటనునది ప్రధానమై, మూలాధారమై యున్నద నియు, కావున నింద్రియవిషయములను తెలిసికొనుటలోకూడ మనయాత్మను తెలిసికొనుచున్నామనియు, నింద్రియ విషయ ములను తెలిసికొనని కాలమునఁగూడ మనయాత్మను తెలిసి కొనుచునే యున్నామనియు నీవుడు గ్రహించితివి."

కాత్యాయని;—" అటులేని రెండువిధములగు జ్ఞాన ములున్నట్లు తోచుచున్నది. ఒకటి యాత్మజ్ఞానము. అది మార్పులేనిది. స్థిరమైనది. రెండవది యింద్రియ విషయ ములను తెలిసికొనుజ్ఞానము. అది మారిపోవుచుండునది (పరివర్తనాశీలమైనది)"

మైత్రేయి;—" ఇంద్రియ విషయికజ్ఞానము పరివర్త నాశీలమైనదని యెందుకనెదవు."

కాత్యాయని;—" ఎందుకన నది యెల్లప్పుడు మనకు ప్రత్యక్షముగనుండదు. నేనీమునీందుని చూచునపుడు నిన్ను సదా చూడలేను. నిన్ను చూచునపుడీ మునినాకు గోచరింపకపోవచ్చును."

మైత్రేయి;—" కాని యదృశ్యముగనున్నట్టియు, మఱపునఁబడియున్నట్టియు, పదార్థములను గుఱించిన జ్ఞానము తిరుగ మనకు కలుగుచున్నది. నేను నిన్నటిదినమున తెలిసికొని మఱచిపోయిన విషయములను నేను తెలిసికొని నిన్న తెలిసికొనిన విషయములేనని గుర్తించుచున్నాను. దీనినిబట్టి యాత్మజ్ఞానమెల్లు స్థిరమా, యింద్రియ విషయిక జ్ఞానము నస్థిరమని తెలియుచుండలేదా!"

కాత్యాయని;—" కాని యింద్రియ విషయికజ్ఞానము వచ్చుచు, పోవుచునుండును ఆత్మజ్ఞానము సుస్థిరముగ నుండు నుగదా!'

యాజ్ఞవల్క్యుడు;—" ఒక్కొక ప్రత్యేక విషయిక జ్ఞానము పోవునపుడు దానితోడ నావిషయమును తెలిసికొను 'జ్ఞాతను' అనెడు మన యాత్మజ్ఞానముకూడపోవును. ఉత్పత్తిని విషయజ్ఞానమువలెనే యాత్మజ్ఞానమును పరివర్తనాశీలమైనదని తెలియుచున్నది."

మైత్రేయి;—"కాని శ్రోత్రవిషయమును తెలిసికొనునపుడంతకుపూర్వము తెలియబడినట్టి యితర విషయములను తెలిసికొనిన యాయాత్మనేయని నన్నునేను తెలిసికొనుచున్నాను. కనుక రెండు విషయములలోను-అనగా ఆత్మ జ్ఞానము, విషయజ్ఞానమునను ద్వివిధకర్మలలోను ఆత్మజ్ఞానము సుస్థిరమైనదే"

యాజ్ఞవల్క్యుడు:—"నీవుదాహరించిన దానిని నను సరించి యాత్మజ్ఞానమెంత స్థిరమో విషయజ్ఞానమును నంత స్థిరమైనదైయున్నది. ఒకటివెంట నొకటిగా జరుగునట్టి యీరెండు జ్ఞానకార్యములలోను జ్ఞానమునకు విషయములగు రెండువిషయములను భావనయందేకత్వమునకు తేవలయును"

మైత్రేయి:—"కాని సుషుప్తిదశయందు మనము విషయములను పూర్తిగా మఱచిపోదుము. ఐనను నాత్మజ్ఞానముండనేయుండును."

యాజ్ఞవల్క్యుడు:—"మనము జగత్తునుమఱతుమేని యాత్మనుకూడ మఱతుము. మనలను మనమెఱిగినపుడు విషయములను సైతమెఱిగెదము. ఆత్మజ్ఞానమని మనము దేనిని పిలుచుచున్నామో యది విషయజ్ఞానమువలెనే యస్థిరమైనదియు, గడచిపోవునదియునై యున్నది."

మైత్రేయి:—" నేనిదివఱకెన్నడు నెఱుగనంత మో క్కుడు తాఱుమాఱు నాకిపుడొదవినది. మీరువచించినదానినిబట్టి ప్రతిది పరివర్తనాశీలమై, వినాశమునకు సైతమాస్పదమైయున్నట్లు గోచరించుచున్నది. ఆత్మకేవలము జ్ఞాతగనుండగల్గును. కాని సుషుప్తిదశయందు విషయజ్ఞానముతోపాటాత్మజ్ఞానమునుకూడ మనము గోల్పోవునదైన నికయాత్మకస్తిత్వమేది ? అంతియగాక సుషుప్తిలో జ్ఞానములేకపోయినచో జాగ్రదవస్థయందది యెట్లుతిరిగి గోచరించును!"

యాజ్ఞవల్క్యుడు:—"మనస్సునునిక్కమైన యాత్మయని భ్రమపడుటవలన నీకీతాఱుమాఱుకలిగినది. ఈ మనసొక దృష్టిలో నాత్మనేయైయున్నది. మఱియొకదృష్టిలో నాత్మనుండి వేఱైయున్నది. పై ప్రశ్నయందలి మార్పులు మనస్సునకు కలుగునే కాని యాత్మకుకాదు."

కాత్యాయని:—"మనసనగానేమి ? అదియాత్మలో నేకముగను, భిన్నముగనుకూడ నెట్లున్నది?"

యాజ్ఞవల్క్యుడు:—" మనము చెప్పుకొనుచున్న మార్పులు తప్పకుండ నొకదానియొక్క మార్పునకు చెందినవని చెప్పవలయును. అవియొక వస్తువుయొక్క స్థితిభేదములు కావలయును. ఆవస్తువాత్మకాదు. ఏమన జాగ్రదవస్థయందు

ప్రతిదిపునఃగోచరమగుట నీవు చూచునట్లు ప్రతిదియాత్మ యందు స్థిరమైన స్థితికలిగియున్నది. కావున నీస్థితిభేదముల కాధారమగుదాని నొకదానిని మనమూహింపవలయును. ఊహించకతప్పదు. దానినే మనస్సనిపిలుతుము. ఈదృష్టిలో మనస్సు ఆత్మనుండివేఱై యున్నది. కాని ప్రతివస్తువును నాత్మ చేకాన ప్రతిదితప్పకుండ నాత్మకుసంబంధించిన దేవనియు. దానియంశమేననియు మనము భావించితీరవలయును. ఈదృష్టిలో ప్రతిదానికి నాధారమైన మనస్సు 'ఆత్మ'తో నేకమై యున్నది.''

మైత్రేయి:—''ఆహా! నాకిపుడర్థమైనది. నాసంశయములెటుల నివారణమయ్యెను! అప్పటి మహాసభలో మీరాత్మను సర్వవస్తువులలో నుండునదియని—సర్వాంతర్యామి యని వర్ణించియున్నారు. ఆసందర్భమున విభిన్నవస్తువులను పేర్కొనుటలో మనస్సునొక వస్తువునుగా మీరు చెప్పియున్నారు. మీరనినమాటలనే నేనుజ్ఞాపకముంచుకొంటిని శ్లో॥ యోమనసితిష్ఠన్, మనసోంతరో, యంమనోనవేద, యస్య మనశ్శరీరమ్, యోమనోంతరోయమయతి, ఏషత ఆత్మా, అంతర్యామ్యమృతః॥ ఎవడు మనస్సునందుండియు మనస్సునకు వేఱైయున్నాడో, యెవనిమనస్సెఱుగలేదో, యెవనికి మనస్సు

* బృహదారణ్యకోపనిషత్తు, 111, 7

శరీరస్థమైయున్నదో, యెవడు మనస్సులోనుండి మనస్సును పాలించుచున్నాడో, వాడేనీ యాత్మ, అంతర్యామి భావు, అమృతుడు) అనియు, భూమి, జలము, అగ్నియను నిట్టిపదార్థములకెల్లను నాత్మయొకర్తయనియు మీరు చెప్పియుంటిరి. అదంతయు చక్కగా నేనర్థముచేసికొంటిని కాని యితరపదార్థముల వలెనే మనస్సుకూడ నాత్మనాశ్రయించుకొని, యాత్మస్థితినాధార పడి, యాత్మచే పరిపాలింపబడుచున్నదను సంగతి నాకపుడు తెలిసినదికాదు. ఇపుడర్థమైనది.''

కాత్యాయని:—''ఈరాత్రికింతవరకు ముగింపకూడదా ? చాలయాలస్యమగుచున్నది

మైత్రేయి:—''నాప్రశ్నకు సమాధానమిందాకను చెప్పుచునుండినను తెలిదూరముగ నేయున్నది సమాధానము చెప్పబడినది నివడిగిన ప్రశ్నకే ఆత్మసహజముగా జ్ఞానముకలదనియు, దానిజ్ఞానము స్థిరమైనదియు, మార్పులేనిదియు ననియు మనము గ్రహించినాము. మఱియు నాత్మ మనస్సునుండి వేఱైయున్నదనియును మనము గ్రహించినాము నాప్రశ్న యేమనగా నియనన్యమగునేకాత్మయే యున్నలోన నెట్లున్నది ? ప్రతియొక్కరిలోను నొక ప్రత్యేకాత్మయున్నట్లు తోచుచున్నదిగదా ? యని.''

యాజ్ఞవల్క్యుడు:—''నీవు సత్యాత్మను తెలిసికొనినపుడు ఆత్మతప్పకుండ నేకమును, ననంతమునునని నీవు తెలిసి

కొందువు. సాంతాత్మల మధ్యనున్న భేదములు పరిశుద్ధమగు వసంతాత్మకు సంబంధింపనేరవు. ఆభేదములు విజ్ఞానాత్మకు లేక, విజ్ఞానమునకు చెందినవి.

కాత్యాయని:—"విజ్ఞానమనగా నీయభిప్రాయ మేమి!"

మైత్రేయి:—"నేనుకూడ దీనిని తెలిసికొనవలెను. నాటిమహాసభలో నంతర్యామినిగూర్చి వివరించునపుడు నీ వాత్మనుండి మనస్సును వేఱుపఱచినట్లు విజ్ఞానమునుకూడ వేఱుపఱచియుంటిరి. ఆత్మకు మనస్సునకు కలభేదమును నేను గుర్తించినాను. కాని విజ్ఞానమునకు నాత్మకుమధ్య నేమి భేదముకలదో నాకుతోచుటలేదు."

కాత్యాయని:—"అన్ని సంగతులును నీవిట్లుజ్ఞాపక ముంచుకొందువు! బహుశా యీమునియొక్క మాటలను పొల్లుపోకుండ వల్లింతువేమో!"

మైత్రేయి:—ఔను నేను జ్ఞాపకముంచుకొందును. కాని యిందు నాగొప్పతనమంతగాలేదు. ఏమందువా! తన వ్యాఖ్యానము మనస్సున నాటుటకై యీముని ప్రతిభాగము నందును దాదాపుగ నొకేమాదిరిమాటల నుపయోగించును. విజ్ఞానమునుగూర్చి వారిట్లునుడివిరి."యోవిజ్ఞానేతిష్ఠన్, విజ్ఞా

నాదంతరో, యం విజ్ఞానమ్న వేద, యస్య విజ్ఞానం శరీరమ్ యో విజ్ఞానమంతరో యమయతి, ఏష త ఆత్మా, అంతర్యామ్యమృతః॥

“ఏవడు విజ్ఞానములోనున్నవాడయ్యు విజ్ఞానమునుండి వేఱై యున్నాడో, యెవనిని విజ్ఞానమెఱుంగదో, యెవనికి విజ్ఞానము శరీరమైయున్నదో, యెవడువిజ్ఞానములోనుండి విజ్ఞానమును పరిశీలించుచున్నాడో, వాడేనీయాత్మ. అంతర్య ప్రభువు. అమృతుడు” పరిశుద్ధాత్మనుండి విజ్ఞానమెట్లు విడదీయబడుచున్నదో యావిషయమును నేనిపుడెఱుగ గోరదను.

కాత్యాయని:—“ముందుమాకు విజ్ఞానమననేమో తెల్పుడు. మనలో ప్రతివారియందును విజ్ఞానమనునది కలదని మనమెట్లు తెలిసికొందుమో తెలియజేయుడు!”

యాజ్ఞవల్క్యుడు:—“మీకు ప్రతివిషయమును విశదపఱచి తెలుపుటకు నేనెంతైన సంతసింతును కాని నావివరణమువలన మీకేమైన తృప్తికలుగునప్పటికి చాలరాత్రి యగును. అంతదనుక కూర్చుండుటకు మీరు సిద్ధముగనున్నారా!”

మైత్రే:“యినేను సంసిద్ధముగనున్నాను. నేనీరాత్రి యంతయు కూర్చుండగలను.”

కాత్యాయని:—"నేనుమాత్రమట్లుచెప్పలేను. నాకిప్పటికే బడలికయు, నిద్రయుదాపురించుచున్నవి."

మైత్రేయి:—"అటులైన నీవుపోయి విశ్రమించిన న్నింకనొక కొంతసేపు మునివరునితో మాట్లాడనీయరాదా? మేము మాట్లాడినదానిని రేపు నీకు వివరించిచెప్పెదను."

కాత్యాయని:—"ప్రతిమాట నేనుస్వయముగా విని ననేగాని నాకుతృప్తికలుగదు. కాన నిక్కడికాపి విశ్రమించుటమంచిది. అంతియేగాక నిదురింపకపూర్వము మునీశ్వరునితో నేనొకసంగతినిగూర్చి మాట్లాడవలసియున్నది."

మైత్రేయి:—"యీసూచననుగ్రహించి తన సవతిని భర్తతోఁగూడ శయనించుటకుఁబోనిచ్చి తాను తన యలవాటుననుసరించి రాత్రి చాలగడచువఱకు తపోగృహములో కూర్చుండి ఋషివలన తానువినినదంతయు ధ్యానించుచుండెను. ఋషీంద్రుని దేహము కాత్యాయనితోనుండెను, కాని యతినియాత్మ మైత్రేయిచెంతనే నిలచెను.

చతుర్థ ప్రకరణము.

మఱుదినము సాయంకాలసమయమున తిరిగి చర్చ ప్రారంభమయ్యెను. యాజ్ఞవల్క్యుడే యిట్లు మొదలిడెను.

యాజ్ఞవల్క్యుడు:—"మనము ప్రతివారము దేనిని మనయాత్మయని పిలుచుచున్నామో యది సర్వవిశ్వప్రపంచము యొక్క ఆత్మయైయున్నదని తెలిసినచో మీకాత్మయొక్క యేకత్వము విశదముకాగలదు. కాని వ్యక్తిగతాత్మయు, విశ్వాత్మయు నొక్కటేననుసంగతి మనకెట్లు తెలియును? నిన్న మీకు నేనటెంగించినట్లు వ్యక్త్యాత్మ—విశ్వాత్మ కేవలమవిభక్తమైనదిగా తెలిసికొనబడవలసినదై యున్నది. జనులుదాని నెఱుగమినందఱిలోను, నన్నిటిలోనునున్నదా యేకాత్మయే యని గుర్తింపకున్నారు. పరమాత్మనుగూర్చి మీకేమైన జ్ఞాపకముకలదా? అనేకమందికివలెనే మీకునునవశ్యక విశ్వసింపదగిన వస్తువుమాత్రమేనా? నాకీసంగతి నెఱుక చేయుము."

మైత్రేయి:—"ప్రతిది బ్రహ్మమేనని తఱచుగ నేను విని యుంటిని. ఏసమయమున, నెద్దానిని తెలిసికొనినను దానితో పాటు దానిలోనున్న జగదాత్మను మనము తెలిసికొనెదమను నిశ్చితాభిప్రాయమొకటి నాకుకలదు. కాని నాభావము

కొంతవఱకు తెలియఁగల్గెదనో నేనెఱుఁగను."

కాత్యాయని:—"తెలుపఁగలిగినమట్టుకు తెలుపయ త్నింపుము."

యాజ్ఞవల్క్యుఁడు:—"నిన్నటి మనసంభాషణము మన కు తోడ్పడును. చెప్పుడు ఈగదిని తెలిసికొనుటలో మీరింక దేనినైన తెలిసికొనుచున్నారేమో చెప్పుడు."

మైత్రేయి:—"ఈగదిని తెలిసికొనుటలో నేనీగదిని తెలిసికొనుచున్నానని నన్ను నేను తెలిసికొనుచున్నాను."

యాజ్ఞవల్క్యుడు:—"ఈగదిని తెలిసికొనుటలో నీ యాత్మనుగాక మఱియేయాత్మనైన నీవు తెలిసికొనుచున్నా వా!

మైత్రేయి:—"లేదు"

యాజ్ఞవల్క్యుడు:—"కాని యీగది జగదాత్మయందు న్నదని నీవెఱుగుదువు. లేక యట్లుండునని నమ్ముదువు. కాదా!"

మైత్రేయి:—"ఔను నేనదివిశ్వసింతును. కాని యిద్దాని నర్థముచేసికొనలేను."

యాజ్ఞవల్క్యుడు:—"క్రమక్రమముగ నీవర్థముచేసి కొనెదవు. ఈగదినిగూర్చి తెలియబడినదియను భావముండి నాయితరభావమేదైన కలదేమో నాకిప్పుడు చెప్పుము."

మైత్రేయి:—"ఇప్పుడిది తెలియబడినదేకాని కొన్ని వేళలనిది తెలియబడకుండ నుండవచ్చును."

యాజ్ఞవల్క్యుడు:—"తెలియబడకుండ నుండునపుడు నునది యిపుడున్నయటుల దేరీతిగానుండునా!"

మైత్రేయి:—"అట్లేయ దేరీతిగానుండును."

యాజ్ఞవల్క్యుడు:—"కాని యిపుడది తెలియబడుచు—అనగా చూడబడుచు, తాకబడుచునున్నది. తెలియబడకుండనుండునపుడును నిట్లేజరుగునా!"

మైత్రేయి:—"అట్లుతప్పక జరుగవలెకాని తెలియబడినవస్తువు తెలియబడకుండనుండునపుడుకూడ తెలియబడినప్పటివలె నదేరీతిగానుండునని చెప్పుటలో నామాట నాకే విరుద్ధముగనున్నది."

యాజ్ఞవల్క్యుడు:—"నీకునిక్కముగ నట్లేవిరుద్ధముగనుండును. ప్రపంచముయొక్క యథార్థస్థితి నెవ్వరెఱుంగరో వారందఱు నట్లేయుండును."

మైత్రేయి:—"అట్లని యీగది యెల్లప్పుడును తెలియబడియున్న దేవని భావింపవలయునని నేను చెప్పితీరవలసినట్లు నాకు గోచరించుచున్నది."

కాత్యాయని:—"ఈగది తెలియబడకుండ నుండునపుడు దాని యితర సొత్తులన్నియు దానియందుండుననియు, తెలియబడుట మాత్రము మారిపోవుననియు మనము చెప్పెద మనుకొనుము."

మైత్రేయి:—"అదియెట్లు పొసగును ? గదియొక్క సొత్తులన్నియు తెలియబడిన సొత్తులై యుండె. గది దాని సొత్తులన్నిటితో సహా తెలియబడిన విషయమైయున్నది. తెలియబడిన విషయమును భావము బినా గదినిగూర్చి వేఱొక భావము నాకు లేదనియే నాకు తోచుచున్నది."

యాజ్ఞవల్క్యుడు:—"అట్లైన నీచేత సదా గది తెలిసికొనబడునదియని నీవెంచక తప్పదు. అదితప్ప వేఱొక భావము నీకు లేదని చెప్పినావు."

మైత్రేయి:—"నాచేతను మాత్రమే కాదు. అది యితరులచేతను తెలిసికొనబడవచ్చును."

యాజ్ఞవల్క్యుడు:—"కాని యిపుడది నీజ్ఞానమునందున్నది."

మైత్రేయి;—"భోజనశాలయున్నది.

యాజ్ఞవల్క్యుడు;—"దానియొక్క ప్రతిభాగము నీ మెదడుయందున్నదిగదా!"

మైత్రేయి;—"ఔను ప్రతిభాగము నామెదడు యందున్నది."

యాజ్ఞవల్క్యుడు;— "నీమెదడు నీ నీయాత్మ. ఔనా."

మైత్రేయి;—ఔను "ఔను"

యాజ్ఞవల్క్యుడు;—" ఐనచో గది నీయాత్మలోనున్న దా ? లేక నీయాత్మ గదిలోనున్నదా?"

మైత్రేయి;—అట్లు నిట్లు కూడ తోచును."

యాజ్ఞవల్క్యుడు;—" నీవిపుడు తలిసికొనుచున్నట్టె యెల్లపుడు నీ గదియుండునా?"

మైత్రేయి;—"తప్పకుండ."

యాజ్ఞవల్క్యుడు;—"అనగా గది నీయాత్మయందుండ సాగునా? లేక నీదేహము దూరముగనున్నను నీయాత్మ యీ గదిలోనుండసాగునా?"

మైత్రేయి;—"దీనివంతయు నేనంగీకరించవలె తప్పదని నాకు తోచుచున్నది. కాని యిదియెంతవింతగనున్నది."

యాజ్ఞవల్క్యుడు;—"ఈవింతపుట్టుటకు హేతువిది. మనుజులు తాము విషయములను తెలిసికొనునపుడు తమ యాత్మను వానిలోనికి తెచ్చినట్లును, విషయములు తమకు దూరమైనపుడు వానినుండి తమయాత్మను తీసివేసినట్లును భావించి భ్రమించుచున్నారు. వాస్తవమదికాదు. ఏమనగా విషయములను తెలిసికొనునపుడు వానియందు నిహితమై యున్న యాత్మను మనము కనుగొనుచున్నాము. ఆయాత్మ వానిలోనున్నది. వానియునికికాధారమైయున్నది. ఆయాత్మ వానికిని మనకును సాధారణాత్మయైయున్నది."

మైత్రేయి;—"మీ యీకొన్నివాక్యములనుండి నే నెంత నేర్చికొంటిని!"

కాత్యాయని:—"విషయములను తెలిసికొనునపుడు వానియందలి యాత్మను మనము కనుగొనెదమని మీరు నుడివినారు. ఆవిషయములలోని యాత్మను మనము కనుగొనవలె పూర్వముకూడ నదివానియందున్నదా!"

యాజ్ఞవల్క్యుడు;—"నిశ్చయముగనున్నది."

కాత్యాయని:—"విశ్వాత్మయనునదియేనా!"

యాజ్ఞవల్క్యుడు:—"ఔనదియే విశ్వాత్మ."

మైత్రేయి:—"ఆమహాసభలో మీరు తెలిపియుండిన దారమువలె బంధించెడు సూత్రాత్మకూడనదియే కాదా!"

యాజ్ఞవల్క్యుడు:—"ఔను నేనపుడు తెల్పినసూత్రాత్మకూడనదియే. కాని యాసభలో నాడు నేను సూత్రాత్మనుగూర్చి చేసిన వ్యాఖ్యానమొకవిధముగా పైపైది. లోతుగ చొచ్చినది కాదు."

మైత్రేయి:—"ఇపుడు దానినిగూర్చి యెక్కువవిశదముగా మాకెఱిగింపుడు."

యాజ్ఞవల్క్యుడు:—"నీవిదివఱకే దానివర్థముచేసి కొనుమార్గములోనున్నావు. సూత్రాత్మ వస్తుసముదయము నెట్లుబంధించుచున్నదో యోచించి తెలుపుము."

మైత్రేయి:—"అది నన్నును, నాచే తెలిసికొనబడు వస్తువులను కలిపి బంధించును. అదినాలోను, వానిలోను నున్నది. అది వానియాత్మయు నాస్వంతయాత్మయు రెండును నై యున్నది. ఆసభలో మీరుపల్కినట్టి యావల్కులనే యించుమించుగా వల్లె వేయుటకు నిర్బంధింపబడినందుకు నే

నెంత యిష్టముగ నాశ్చర్యపడుచున్నానుగా"

కాత్యాయని:—"అదినిన్నును, నన్నును నెట్లుబంధించును ? నీయాత్మయే నాయాత్మయని నేనెట్లు తెలిసికొనగలను?"

మైత్రేయి:—"ప్రపంచమును తెలిసికొనుటలో విశ్వాత్మయు, నీయాత్మయు నొక్కటేనని నీవు తెలిసికొందువు. ప్రపంచమునుగూర్చిన నాజ్ఞానము జగదాత్మకును, నాయాత్మకునుగల యభేదస్థితిని నాకు ప్రకటపఱచును. కావున దీనిని బట్టి నీలోనియాత్మయు, నాలోనియాత్మయు నొకటియే యని తెలిసికొందుము"

కాత్యాయని:—"అటులనా ! నీకును, నాకును మధ్య భేదములుకూడకలవే, యెట్లో తెలుపుము!"

యాజ్ఞవల్క్యుడు:—"విజ్ఞానాత్మనుగూర్చి నేను తెలుపునపుడే భేదములనుగూర్చి తెలుపబడును. ఇపుడు సూత్రాత్మనుగూర్చి మీకింకను తెలిసియున్న తెలుపుదు."

మైత్రేయి:—"స్థలముయొక్క విభిన్నభాగములను సూత్రాత్మ బంధించునట్లు తోచుచున్నది. స్థలముయొక్క వివిధభాగములుకలిసియున్నట్లు తెలిసికొనుటలోను, కాలము

చుటలోను నేను వానినొక తెలిసికొనునాత్మయందున్నవానిని గా తెలిసికొనుచు యోచించుచున్నాను."

యాజ్ఞవల్క్యుడు:—"మఱియు స్థలముయొక్క సకల భాగములు కలుపబడియున్నవనియు, ప్రత్యేకస్థలములెల్ల నొక యవిభక్తస్థలములో నిముడియున్నవనియు నీకు తెలియును."

మైత్రేయి:—"నాకు తెలియును. దీనినిబట్టి విశ్వాత్మ యనగా సూత్రాత్మ నేకమునవిభక్తమునని తేలుటలేదా."

యాజ్ఞవల్క్యుడు:—"నిస్సందేహముగనట్లు తెలియుచున్నది. నాసూచనలను నీవెంతచిత్రముగా ననుసరింతువు! చూడుము. విశ్వాత్మస్థలమంతటిలోనున్నది. అంతేగాదు స్థలమంతయు విశ్వాత్మలోనేయున్నది. అనగా విశ్వాత్మస్థలమున కతీతుడు. అంటే స్థలముయొక్క విభాగములకతీతుడు కాదు దయచేసి నీవుచెప్పుము."

మైత్రేయి:—"మఱియు నీవిశ్వాత్మ కాలముయొక్క వివిధాంతరములను కలిపి కట్టుచున్నది. ఏమన నదియొకటి వెంబడి నొకటిగా సంభవించెడు కార్యములకు మార్పునొందని సాక్షియైయున్నదని నాకుతోచుచున్నది."

యాజ్ఞవల్క్యుడు:—"కేవలమంతియే. కావున విశ్వాత్మ కాలాతీతుడు, శాశ్వతుడునని నీవుగ్రహించినావు."

కాత్యాయని:—"మార్పులులేనివాడగుటచే విశ్వాత్మ శాశ్వతుడని మీరుభావింతురా! అటులైన సృష్టిలోనియీ మార్పులెవరివి!"

యాజ్ఞవల్క్యుడు:—"మార్పులన్నియు మనస్సువే."

కాత్యాయని:—"కాని మనలోని మనస్సు పరిమితమైనది. విశ్వపరివర్తనములు దానిమార్పులు కానేరవు."

యాజ్ఞవల్క్యుడు:—"కాబట్టి విశ్వపరివర్తనములకు మూలాధారమగు విశ్వమనస్సును మనమూహించకతప్పదని తెలిసికొమ్ము."

కాత్యాయని:—"కాని విశ్వవ్యవహారములను తెలిసికొనునపుడు జగదాత్మమార్పునొందదా!"

యాజ్ఞవల్క్యుడు:—"జ్ఞానము మార్పుకాదు అది యాత్మయొక్క స్థిరాస్థియైయున్నది. మైత్రేయి తెలిపినట్లు జగదాత్మ జగద్వ్యాపారములయొక్క మార్పులేని సాక్షియై యున్నది. వ్యాపారములను తెలిసికొనెడు జ్ఞానముమాత్రము వ్యాపారము కానేరదు. దీనిననుసరించి కార్యములను తెలిసికొనెడు జ్ఞానమూ కార్యసంఘటనలకు పూర్వమునను పరమునను కూడ విశ్వాత్మయందు స్థితమైయున్నదని తెలియుచున్నది. అయనకిచ్చుట, పుచ్చుటయను భేదములేనట్లే యిప్పుడు,

వస్తువునకు భేదములు లేదు.

మైత్రేయి:—"కావున నేమంటే మన మనస్సులనుండిపోయి కొంతకాలముగోచరముగనుండు విషయములు మరల మనస్స్మరణకువచ్చి మఱపునబడియున్నంతకాలము కాముండిన సంగతిని కనుబఱచును."

కాత్యాయని:—"కాని మనజ్ఞానమొక మార్పుకాదా నేనీగదిని తెలిసికొనునపుడు నేనజ్ఞాన స్థితినుండి జ్ఞానస్థితికి పోవుచున్నాను. ఈరీతిగా మార్పుకలదు.

మైత్రేయి;—"కాని మనము గదినెఱుగకముందే గదినిగూర్చిన జ్ఞానము విశ్వాత్మయందున్నది. విశ్వాత్మకది యొక కార్యముకాదు. జ్ఞానమాతనిసొత్తు, కాకున్న నతని నిజ స్వభావము."

యాజ్ఞవల్క్యుడు.—"అతనిని గూర్చి తెలిసికొనువాడని చెప్పవలనుకాదు. తెలిసినవాడనిమాత్రమే చెప్పనగును. అతండకర్తయు, నిష్క్రియుడునై యున్నాడు."

కాత్యాయని;—"కాని యీగదినో మఱియేయితర వస్తువునో తెలిసికొనునపుడేమి సంభవించును!" అపుడు నా యాత్మ యని చేయుదా! ఆత్మయొక్క జ్ఞానము దానికార్యము కాదా!"

* బృహదారణ్యకోపనిషత్తు IV 3, 22,—30.

యాజ్ఞవల్క్యుడు;—"ఇచట నీవు విజ్ఞానాత్మను దృష్టించుచున్నావు. విశ్వాత్మసర్వవ్యాపియగుటచే హానిచేయదు. మార్పుపొందదు. ప్రతివిషయముయొక్కయు, ప్రతి కార్యముయొక్కయు జ్ఞానమూర్తిలో స్వాతంత్ర్యానుభవముననుంచును. కాని యొకానొక గూఢమార్గమున తనలో నొకభాగమును వ్యక్తిగతాత్మగా విడదీసినట్లువలె వెలువడుచును. ఈవ్యక్తిగతాత్మయదివ్యమగు తనకు తెలియబడని విషయమును తెలిసికొనుటకై అజ్ఞానదశనుండివచ్చుచున్న కర్తవలెకనుబడును. జగదాత్మయే వ్యక్తిగతాత్మగా నన్యథాకరించబడి విజ్ఞానాత్మయని పిలువబడుచున్నది. స్వరూపమునందిది విశ్వాత్మతోనేకమైయున్నది. కాని విశ్వాత్మలోనిమిడియున్నవానిని భాగములుగను, ప్రత్యేకదేశ, కాలములుగను తెలిసికొనుచున్నందున నది జగదాత్మకు భిన్నమైయున్నది."

మైత్రేయి,—"యీ వ్యాఖ్యానము ప్రశ్నతో [illegible] చేసినది. ఇప్పటికి నాకు తీర్పబడిన శంకలెవ్వియు లేవు కష్టమంతయు పూర్వాభిప్రాయములను విదలించివైచుటయందే యున్నది. ఇట్టిభావములన్నిటిలోను కఠినతమమగు నొక భావము ప్రపంచములో కేవలమునింద్రియములకు సంబంధించిన విషయములేకలవు, ప్రపంచమును తెలిసికొనుటలో మనము

కేవలముట్టికాని కొడమేయాత్మకును సంబంధించని విషయము లనే తెలిసికొందుము, అనునట్టిదై యున్నది. కాని యిప్పటి సంభాషణమున మీరు మనము దేనిని తెలిసికొనినను దాని తోపాటాత్మనుతప్పక తెలిసికొందుమనియు, నాత్మకువేఱుగ నేదియు తెలియబడనేరదనియు మాకువిశదపఱచియున్నారు. నేటిసంభాషణవలన మనమాత్మకువేఱుగ వస్తువులను భావింప-జాలమనియు, వస్తువులను భావించునపుడు మనమునిక్కముగా కానినాత్మకుసంబంధించినట్టి లేక యాత్మలోనుండునట్టికానిని గాభావింతుమనియు, నాకుస్పష్టపడినది. గది తెలియబడకుండ నుండునని నేనుభావింపగలనని చెప్పినపుడు నేను పొరపాటు పడినట్లే మనవిశ్వాసమునుగూర్చి వివరింపఁబోయి మనము విచిత్రమగు భ్రమనుపొందినప్పటికిని మనము నిశ్చయముగా జగత్తు ఆత్మలోనున్నదని విశ్వసింతుము. మఱియొకవిధముగా విశ్వసింపగలుగుట యసంభవమను ముగింపునైతము తేట తెల్లముగను, తిరుగులేనిదిగనున్నది."

కాత్యాయని:—"వాదసూత్రములనెల్ల నొక్కచో ప్రోగుచేసి నీవిశ్వాసములో నెట్లుచేర్చెదవు? వేగముగజొచ్చు నట్టి యావాదసూత్రరాశిని నామందబుద్ధి గ్రహించునటుల నెట్లుతోడ్పడెదవు? నీవులేకున్న నేనేమిచేయగలిగెడిదానను!"

మైత్రేయి:—"ప్రోగడబడుటను సహింపలేక కొందఱ

చేయబడినదైతే (యియిట్లనెను.) నీవునాతో ముఖ్యముగ నిట్టి భయమును వజగడమూడకూడదు, నివారింపవలసిన కష్టము లేమైన నీకున్నచో కొంచెము చెప్పుము.''

కాత్యాయని;—''తర్కమంతయు సంగ్రహించి తెలుపుటద్వారా అనగా మనము జగత్తునాత్మలో తెలిసికొనుచున్నాము. మనము జగత్తు నాత్మలో భావించుచున్నాము. కావున మనము తప్పకుండ జగత్తు నాత్మలోనున్నదని విశ్వసించితీరవలయునని తెలియజేయుటద్వారా నీవు నాకష్టమును తొలగించితివని నేనిపుడేయంటిని. ఆత్మలేని జగత్తుమనకు తెలియనిదియు, మనము భావింపనిదియు, మనము విశ్వసింపనిదియునగు వస్తువని నాకు తెలిసినది. అట్టిప్రపంచమును గూర్చి మనము మాటలనుమాత్రము చెప్పెదము. అదివట్టి మాటలతో నిర్మితమైనది మాత్రమే—వాచారంభణమ్.*అని వేదాంతులు చెప్పెదరు. నేనిపుడా వాక్యభాగముయొక్క భావమును గ్రహించితిని.''

యాజ్ఞవల్క్యుడు;—'' కాత్యాయనీ! సమగ్రవాదమర్మమును నీవుగ్రహించినందుకు నేనపరిమితానందము నొందుచున్నాను. ఇపుడింకను మీారడుగవలసినదేమైన కలదా!''

* ఛాందోగ్యోపనిషత్, ప్రపాఠకము6.

మైత్రేయి;—" పూర్వాభి ప్రాయములను విడల్చి వైచుట కష్టమని చెప్పియుంటిని. అట్టివానియందొకదానిని గూర్చి వర్ణించియుంటిని. వేరొకదానినిగూర్చి చెప్పెదను. మనము వాడుకగా మనయందలి యాత్మనొకచిన్నవస్తువుగా భావింతుము. ప్రపంచమంత పెద్దదో యాత్మయు నంత పెద్దదనిగాని దేశ, కాలాతీతమైనదగుటచేనది ప్రపంచమునకంటె నెక్కువపెద్దదనిగాని మనము భావింపలేకున్నాము. కాని యీకష్టమును నివారించుకొనుటకున కూడ మీరు మా కొసగియున్నారు. మన శాస్త్రము సర్వతోముఖత్వము ప్రత్యేకత్వమనను ద్వివిధలక్షణములు కలవని మీరుచూపి నారు. సర్వతోముఖత్వమునందు పరమాత్మగా నాత్మయు నంతమై ప్రతిదానిని తనలో నిముడ్చుకొనియుండును. ప్రత్యేకత్వమునందు విజ్ఞానాత్మగా సీమాబద్ధమై—సాంతమై జగత్తులోనొక భాగమును మాత్రమే తెలిసికొనుచుండును. ఈభేదము నాకష్టములలో నాకుమహోపకారము చేయును. విజ్ఞానాత్మగాతనను తానుప్రత్యేకించుకొనుటలో నాయనంతుడు తనజ్ఞానములో నొకభాగమునకు చుట్టునొకప్రాకారవలయమునుగీచినట్లు హద్దుపెట్టితద్వారా తాను కార్యముచేత సీమాబద్ధుడై పోవును. ఈవిషయము సరిరితిగా యోజించునపుడు నేనంతునితో స్వరూపభేదములేక నేకత్వము కలిగియున్నను,

* ఛాందోగ్యోపనిషత్, ప్రపాఠకము 6.

సాంకుచితజ్ఞానములతోడను సకర్తృతతోడను కూడియున్నానో యాసంగతి నాకస్పష్టముగనైనను తెలియబడుచున్నది. కాని మనము జంతువుతో సంబంధములేని స్వతంత్రులమనునట్టి యభ్యాసముగనున్న విశ్వాసమును కదలించి, విదలించివైచుట మహాకష్టము."

యాజ్ఞవల్క్యుడు;—"ఇక రెండు విషయములను జ్ఞాపకమునందుంచుకొను నెడల దీనిని విదల్చివైచుట సులభమని మీకు కన్పట్టును. అందొకటి నీవు తెల్పినట్టి యాత్మను చుట్టుకొనిన ప్రహరీవంటిహద్దు పూర్వమగోచరముగనుండిన విషయములు గోచరించిన కొలదిని విశాలమగుచుండుననునది. ఎడతెగకుండ నిట్టులా హద్దుపొందెడు వైశాల్యము మనకపుడు నూతనముగా మనము విశ్వాత్మతోడనేకీభవించి యతనితో నన్యోన్యసంబంధము కల్గియున్నామని తెలియజేయుచుండును. రెండవది నిరంతరము భావింపబడు సుషుప్తి. అదిపైకి కన్పడునట్టి మనయొక్క స్వతంత్రస్థితిని కొంతకాలమువరకు నిలిపివేసి మనలను తిరుగనాయనంతునిలోనికీడ్చి మనముపూర్తిగా నతనిపై నాధారపడియున్న సంగతిని తెలిపెడునంత జ్ఞాపకము చేయును."

మైత్రేయి:—"మీసూచనలు మహావిలువగలవి. నాకవి గొప్పసాయము చేయును."

II.

కాత్యాయని:—"ఈనాడు దినముచాలినంత సంగ్రహించలేదా ? ఇప్పటికి విశ్రమింపకూడదా!"

మైత్రేయి:—"ఈదినమునకు మాత్రమేకాదు. అనేక దినములకు చాలినంత సంగ్రహించినాను. కాని నేనిప్పుడు శయనింపజాలను. నిదురింపబోవుటకుమున్న నేను మునివరుని వలన వినినట్టి యద్భుతవిషయములనుగురించి యోచించి సాధ్యమైనంతవఱకు నర్థముచేసికొనయత్నింతును. అనుమతి కావలసియున్న నీకు నాయనుమతికలదు. నీవు మునితోఁ గూడ శయనింపబోవచ్చును."

కాత్యాయనీదేవియు, ఋషియు విశ్రమించిరి. మైత్రేయి వాడుకచొప్పున ధ్యానించుచు కూర్చుండెను. కాని యొక నూత్నవిశేషమానాటిరాత్రి సంభవించినది. ఉపదేశికుడు తెలిపిన క్రమములను ధ్యానించుచుండ నామెకనంతుడగు శాశ్వతునియొక్క దర్శనము తిన్నగాలభించెను. దేవునితోడి యనన్యసంబంధానుభూతివలనియానందాతిశయముచే నామెయాత్మ పూరింపబడెను. మొదటిసారిగనే యీదివ్యా సంగములసమానములనియు, నెంతహెచ్చైనవైనను ప్రాపంచికానందములు వీనితోఁబోల్పదగినవికావనియు నామెకనుభూతమయ్యెను. అప్పటినుండియు చలింపనిస్థైర్యముతోడ నామె

శాస్త్రాదివ్యాసంగముల నన్వేషింపసాగెను. మనయభివృద్ధికి కట్టునవియు, చివరిదగు మోక్షమునకును, శాశ్వతునితోడి తాదాత్మ్యమునకును నభ్యంతరము కలుగజేయునట్టివియునగు విషయేచ్ఛలను క్రమక్రమముగా పోగొట్టుకొని యాత్మ పారిశుద్ధ్యమును సంపాదించుకొనెను. ఆమె పెనిమిటి వృద్ధాప్యమున ప్రపంచవ్యాపారములువీడి యేకాంతవాసము చేయబోవునప్పుడు తాను ప్రాపంచికకోర్కెలనుండి విముక్తయైయుండెను భర్తయొక్క యాస్తిలో ఐహికవస్తువులలో నేమియు భాగమును తీసికొనకవలదని త్రోసివేసి యమృతత్వమునుగూర్చిన బోధనుమాత్రము చేయుమనికోరెను. "అమృతత్వమును దేనివలన పొందలేనో యట్టిదానితోనే నేమిచేయుదును ! అమృతత్వమునుగూర్చి మీకేమి తెలియును ! ఆర్యా ! దయచేసి విశదముగ నాకెఱిగింపుడు." అనిపలికెను.

• బృహదారణ్యకోపనిషత్తులో 11.4.IV.5

పంచమ ప్రకరణము.

యాజ్ఞవల్క్యుడు తనభార్యలకు భర్తగను, గురువుగనునుండిన సంగతిని మనము కొంతవఱకెఱింగితిమి. ఇంక విపులజనసంఘములకు బోధించునాచార్యునిగ నతనినిగూర్చి కొంచెము కేవలమొకకొంచెము తెలిసికొందము. వేదములను బోధించువిషయమున నతనికీర్తి హెచ్చుగా వ్యాపించినందున నధికసంఖ్యాకులగు విద్యార్థులాయధ్యాపకుని కడకు రాసాగిరి. ఆకాలపురీతిననుసరించి శిష్యులకుగురుగృహములో భోజనాదులనమర్చుటకు యాజ్ఞవల్క్యునకు సాధ్యముకాకపోవుటచే జనకమహారాజు దాతృత్వముతో స్వగృహము చెంత నొకవసతిగృహము నతడుకట్టించెను. ఆకాలమందు యాజ్ఞవల్క్యుని సహాయులుచేయు సవ్యవస్థాన పరిపాటితో విద్యార్థులు వసించుచుండిరి. యాజ్ఞవల్క్యఋషి యేర్పాటులనెల్ల విచారించుచు నిర్ణీతసమయములందు శిష్యులకు పాఠము చెప్పుచునుండెను. విద్యార్థులలో మూడుద్విజవర్ణములకు చెందినవారును, గొప్పతనమునందు సంఘములోని సకల శ్రేణులనుండివచ్చి కూడినవారునునుండిరి ఇందు రాజకుమారులుండిరి, సాధారణవర్తకులపుత్రులును, శిల్పులు, కృషీవలులునగువారి కుమారులునునుండిరి. కాని వీరందఱునొక్కమాదిరిగానే యాదరింపబడుచుండిరి. సౌకర్యములు, శ్రమలు

విధులుయివన్నియు నందఱకు సమానముగనుండెను. ఒక్క మాదిరిభోజనము. ఒక్కమాదిరిపడక ఒక్కమాదిరివ్యాయామక్రీడలు విధింపబడెను. వీరిలోవిద్యాశాలలోని చదువుగాక దానితోపాటు యుద్ధశిక్ష నభ్యసించువారికిమాత్రము వేఱు విధముగ నేర్పాటులు చేయబడియుండెను. ఇప్పుడీ యాధునికకాలముననున్న కఠోర కులభేదమును వారెఱుగరు. విద్యార్థులందరు కలసి భోజనపానములొనర్చుచు నొకరితోనొకరు సమభావమున వర్తించువారు. వృత్తి విభజనము ననుసరించి వ్యక్తుల వివాహము లాదినములలో సాధారణాచారముగ నుండినమాటనిక్కమే. ఐనను వర్ణాంతర వైవాహికములు తఱచుగ జరుగుచుండెడివి. అనులోమజాతి—ఎక్కువజాతి పురుషునితో తక్కువజాతి స్త్రీకి వివాహము. ఇట్టివి ముఖ్యముగా జరుగుచుండెడివి. విలోమజాతి—ఎక్కువజాతి స్త్రీతో తక్కువజాతి పురుషునకు జరుగుపెండ్లి. ఇట్టివి చాల యరుదుగ జరిగెడివి. కాని యసలే లేకుండనుండలేదు. క్షత్రియ ముఖ్యులు యయాతివలె నొక్కొక్కప్పుడు బ్రాహ్మణ భార్యలు కలవారై యుండిరి. క్షత్రియ కన్యకల స్వయంవరములలో కులభేదములు క్రమప్రకారము నిరాకరింపబడి యుండెను. అట్లగుట, యాజ్ఞవల్క్యుని పాఠశాలలోని విద్యార్థులయందు చాలమంది యొకరితో నొకరు రక్తసంబంధము చేతను, వివాహ సంబంధముచేతను బంధుత్వముకలవారై

యుండిరి. మఱియు నతిథి సత్కారపూరితమగు, సేకగృహవాసము చేయు నా విద్యార్థులలో ఫలవంతమగు నేలలో పెరుగునట్టి మొక్కలవలె వర్ధిల్లెడు నుత్సాహశక్తిములగు శేఁబ్రియపు స్నేహభావములలో నన్నని బంధుత్వములకు పూర్ణాదులు వేయబడినవి.

యాజ్ఞవల్క్యఋషియొక్క నామము ముఖ్యముగా యజుర్వేదమునకు సంబంధించియున్నప్పటికి యతడు ఋక్, సామ, యజుర్వేదములను మూడు వేదములందును ప్రవీణుడైయుండెను. ఆ ప్రాచీన కాలమున నా మూడు వేదములు నేర్పబడెడివి. యాజ్ఞవల్క్య డామూడు వేదములలోని పాఠములను నేర్పుచుండెను. ఆయన పాఠశాలలో వేదముల యొక్క షడంగములకొఱకు మనమిప్పుడు చెప్పునట్టి కుర్చీలు కూడ నుండెను. తక్కిన వేదములను, వేదాంగములను గూర్చినవానికంటె శుక్లయజుర్వేదమును గూర్చినయుపన్యాసములే యాజ్ఞవల్క్యుని శిష్యులందధిక సంఖ్యాకుల నాకర్షించెడివి. యాజ్ఞవల్క్యుడు మైత్రేయిని పరిణయంబాడిన తరువాత కొన్నియేండ్లకొకనాటి ప్రాతఃకాలమున దాదాపొక వందమంది శిష్యులుగల తరగతిలో యాజ్ఞవల్క్యుడు శుక్లయజుర్వేదమును బోధించుచుండగా నొక సంఘటనము సంభవించెను. దీనితరువాతి ప్రకరణములో చెప్పబోవు విషయ

ములతో దానికి సంబంధమున్నందున నిప్పుడది వివరింపబడ
వలయును.

ఇంచుమించుగ నొక యరఘంటసేపు యాజ్ఞవల్క్యు
డుపన్యసించునరికి పాఠశాలయొక్క సింహద్వారముకడనుండి
గంభీరమైన రథచక్రధ్వనివినవచ్చుటచేత పఠకులొంతవఱకు
కలఁతనొందినవారైరి. అటులాధ్వని వినవచ్చినతోడ్తో
డనే ద్వారపాలకుడేతెంచి నాల్గు గుఱ్ఱములంబూన్చిన గొప్ప
రథములో సేనాధిపతి యొక చక్కని చిన్నవానితోడఁ
గూడి చనుదెంచెనని తెల్పెను. ఈ సేనాధిపతి యెవరోకాదు.
మన పూర్వమిత్రుడగు యజ్ఞదత్తుడే. యాజ్ఞవల్క్యుని
ప్రాణసంరక్షణముఁ గావించిన క్షత్రియవీరు లిరువురిలో
యజ్ఞదత్తుడొకడని చదువరుల కిదివఱకే తెలియును. యా
జ్ఞవల్క్యుని యాపదను తప్పించిన తరువాతి వత్సరములలో
యజ్ఞదత్తుడు తన సుగుణబాహుళ్యముచేతను, ప్రత్యేకముగా
యుద్ధనైపుణ్యము, శౌర్యపరాక్రమంబులచేతను రాజప్రీతికి
పాత్రుడై క్రమముగ నున్నత పదవుల నధిరోహించుచు నుత్త
రోత్తమమైనుద్యోగమగు ముఖ్యసేనాధిపతిత్వమును ఘను
లగు రాజుగారివలన పొంది యాతని మహాసేనకు నాయకు
డయ్యెను. కాని యీ మహాసేనాధిపతి నీదినముదయకాల
మున నీవేదాధ్యాపకుని ద్వారముకడకుఁ గొనివచ్చినదేమి!

మిత్రులిరువురు కలసికొనినమీదట వారికి జరిగిన సంభాష ణనుబట్టి మనమీవిషయమును గ్రహింతము.

యజ్ఞదత్తుడు:—"నా పూజ్యమిత్రమా! మీకర్తవ్య ములలో మిమ్ముల కలతపెట్టుచున్నందుకు నాకు విచారముగ నున్నది. కాని మీపవిత్రకార్యముతో కొంత సంబంధము కలిగియున్నపనిమీదనే నేనువచ్చియున్నాను."

యాజ్ఞవల్క్యుడు:—"నే నీయభ్యంతరమునకు కించి త్తయినను చింతింపను. నినుబోలు మిత్రుని దర్శించుటచే కలుగు మహదానందము మాటయటుండ పరిశుద్ధతితేజ ప్రభావముతో ప్రకాశించు ముఖసందర్శనము చేయుటకు పవిత్రవేదమంత్రోచ్చారణను విరమించుటయును మార్పు కదు సులభమైనదై యున్నది. కాని (సేనాధిపతివెంట వచ్చిన చిన్న వానియొక్క యసాధారణమయిన ఘనతను, చక్కదనమును కలిగియున్న ముఖమువైపు తిన్నగా చూచుచు) యిచట నీతోనున్న వీరెవరు ?"

యజ్ఞదత్తుడు:—"ఇతనికొరకే నేను మీకడకువచ్చి నది. ఈ యువకుని పేరు బ్రహ్మగుప్తుడు నాకు గౌరవనీయ మిత్రుడగు ఇంద్రగుప్తుని కుమారుడు. ఇంద్రగుప్తుని పేరు ప్రతిష్ఠలను మీరెరిగియే యుందురు. అతడు కాశీకాపురియం దలి ప్రఖ్యాతవర్తకుడు.

రహస్యముగా నా వివాహసభ జరిగినకాలములో రాజాజ్ఞలననుసరించి నేను వారణాసికి బోయియుంటిని. అప్పుడు ఇంద్రగుప్తునితో నాకుపరిచయమాయెను. అప్పటినుండి యిప్పటికిని మేముతఱచుగా కలసికొనుచునేయుంటిమి. నాకుటుంబమునకు నతనికుటుంబమునకును మిక్కిలిస్నేహభావము కుదిరియున్నది. ఇప్పుడతడుతన ప్రియపుత్రుడగు బ్రహ్మగుప్తుని మన నగరములో నారక్షణక్రింద విద్యాభ్యాసముచేయుటకై పంపి నన్నువిశేషముగ గౌరవించినాడు. ఇపుడీబ్రహ్మగుప్తునివయస్సు పదునెన్మిదేండ్లు. వేదపఠనమునందితడిప్పటికే తలసినంత యభివృద్ధినొందియున్నాడు. కాని వేదాధ్యాపకుడను మీకీర్తి యితని తండ్రిని ప్రేరేపించి విద్యాపరిపూర్తికొఱకితని నిటకు పంపునట్లు చేసినది. ఈ కుఱ్ఱడు మీ వసతిగృహములో నివసించి మీవలనను, మీసహాయుల వలనను నేర్వగలిగినదంతయు నేర్చుకొనవలసియున్నాడు, మఱియు నితడు గౌరవనీయుడగు మానమిత్రుడు విష్ణుమిత్రునిరొద్ద యుద్ధవిద్యల నభ్యసించుటకుకూడ తనకాలములో కొంతభాగమును వినియోగింపవలసియున్నాడు.

మానమిత్రుడగు విష్ణుమిత్రుడుకూడ యజ్ఞదత్తుని వలెనె రాజానుగ్రహముచే నిపుడున్నత పదవినధిరోహించి మిథిలాపురమునందలి రాజుగారి యుద్ధవిద్యాలయమున ప్రధానబోధకుడగు ధనుర్వేదాచార్యుడుగ నుండెనని పాఠకులిచటం

తెలిసికొనవలయును. యజ్ఞదత్త, యాజ్ఞవల్క్యుల ప్రసంగము నిరాటంకముగ నిట్లు జరిగెను.

యాజ్ఞవల్క్యుడు:—" బ్రహ్మగుప్తుడు వైశ్యుడై యుండియు సాధారణముగ క్షత్రియులకు మాత్రమే పనికివచ్చునట్టివని తలంపబడు విద్యలయందభి రుచిగలవాడై యున్నందుకు నేను బహు సంతోషము పొందుచున్నాను. నిజమైన వివేకమనగా మనసౌఖ్యము, రక్షణము, మోక్షము నను వాని కావశ్యకమైనవంతయు మనము నేర్చుకొనుటయై యున్నది. కాని వృత్తిసంబంధమైన వ్యాపారజ్ఞానము సంపాదించుటమాత్రముతో సరిపోదని నాయభిప్రాయము. కావుననే నా భావమరదియగు మైత్రేయుడు (సమీపమున నిలిచియున్న బలిష్ఠకాయుడగు నొక సుందరయువకునివంక జూచుచు) అగ్నిమిత్రుని తరగతికి క్రమముగా పోవుచుండుటచే నేను సంతుష్టి నొందితినని ముఖ్యముగా భావింతును. (అగ్నిమిత్రుడు విష్ణుమిత్రుని తమ్ముడు. ఇతడు రాజగారి యుద్ధవిద్యాలయమున సాము-శస్త్రములను, దేహపరిశ్రమలను నేర్పు నుపాధ్యాయుడై యుండెను. మరియు తనంతటతాము కోరినవారికి విలువిద్యలను కూడ నేర్పుచుండువాడు.) మైత్రేయుడు నేర్చుకొనుచున్న యీ విద్యలతోడ నాతనికి తక్షణమైనట్టి యక్కఱలేకపోవచ్చును. కాని యాతని

వ్యాయామములతనిని బలారోగ్యయుతుడగు పురుషుడుగా నెదుగునట్లు తోడ్పడుచున్నవి. మీరుమనిది కనిపెట్టియే యుందురు". (తిరిగి మైత్రేయునివంక విస్మయపటగర్వముతో చూచుచుండెను.)

యజ్ఞదత్తుడు:—" మైత్రేయునియొక్క శరీరవిషయిక శ్రద్ధనుగూర్చియు, మా క్షత్రియ కళలనభ్యసించుట యందలి యాతురతను గూర్చియు వినుటకు నేనమితానందము నొందుచున్నాను. తండ్రి యింటియందును, విష్ణుమిత్రుని కుటుంబములోని వారగు యుద్ధ విద్యార్థిబృందముతోవలె మహోన్నతాశను కలుగజేయగల ,కొందఱు సుందరమూర్తులగు బాలకులతో కూడియుండగా విష్ణుమిత్రుని యింటియందును నేనుతఱచుగ మైత్రేయుని కలసికొనియుంటిని. కాని వేదాధ్యాపకునికొడుకు మరియొక వేదాధ్యాపకుని భావమరదితన యిష్టప్రకారమొక యోధుడుగా ప్రవర్ధమానుడగుచుండెనని యెవడెఱుంగును! (మైత్రేయునివంక జూచుచు చిఱునగవుతో ఏమందువు! మైత్రేయా"

మైత్రేయుడు:—(శ్లాఘనతోగూడిన ప్రియోక్తిని నగు మొగముతో వంగి నమస్కరించుటద్వారాస్వీకరించి) ఆర్యా! నా తండ్రి వృత్తినేకాని మఱియే యితరవృత్తిని నేనవలంబింపదలచలేదు. కాని నాశైశవకాలమున నేనువినిన యాకథపూజ్యులగు నాగురువర్యులను తమ శ్రేష్ఠతయు, ధను

రాదాధ్యాయుడు కాపాడిన కథ నాటకమున్నలో కేవలము క్షత్రియులకే యగర్యమని యక్రమముగా భావించుటకు కరలు వారివారి 'భాగ్యముకొఱకు, క్షేమముకొఱకు పరితా రును సేర్చుకొనుటవసరమను భావమును తీవ్రముగా ముద్రించెను. వీరా యిరువురి ఘనతలమూలమునఁ గాకుండిన మా గుసువర్యుల స్థితి యేమయ్యెడిది ! మా తండ్రి సంగతి యేమి కావలసియుండెడిది.

యజ్ఞదత్తుడు:—" నీయుద్దేశ్యములను గూర్చి వినుట నాకాహ్లాదకరముగనున్నది బ్రహ్మాగుప్తుని విషయమున యుద్ధకళాభ్యాస మావశ్యకముగనున్నది. పెద్దవాడయి నపుడతడు తండ్రియొక్క యపారమూల్యముగల వర్తకపు సరకులవెంట పట్టణమునుండి పట్టణమునకు, దేశమునుండి దేశమునకు ప్రయాణముసాగించుచు, బందిపోటు దొంగలవారి నుండి వాణిజ్యవ్యాపారమును కాపాడునిమిత్తము విలుకాండ్రను, ఖడ్గధారులను తోడుగొని వారిని నడుపవలసినవా డుగా ప్రతీక్షింపబడుచున్నాడు. దారితోడుగావచ్చు సివిలు కాండ్రను ఖడ్గధారులునగు పురుషులు ముఖ్యముగ వింధ్య పర్వతప్రాంతముల నివసించువారు. వారలను జయించుట కొఱకతడు మహానిపుణుడగు యోధుడుకావలసియుండును వారంత సాహసికులును, పట్టుదలతో పోరాడువారును నయి యున్నారు.

విద్యాలయపు బహిర్ద్వార సమీపమునయున్న తోఁట మాలివలన సంభాషణ కాలంకము కలిగినది. పొద్దుటి పూట చదువు చాలించు సమయముగూడ సన్నిహితమైనదని తెలుపుచు కాఁగంట మ్రోగెను. మిత్రులు తమ ప్రసంగమునాపి కొంచెము పని చేయఁబోయిరి. యథోచితముగా బ్రాహ్మణపుత్రుఁడు విద్యార్థిగ చేర్చుకొనబడియెను. సేనాధిపతి యగు యజ్ఞదత్తుఁడు శయ్యా మున్నగు వసతులయొక్క యేర్పాటులను తొందర తొందరగా చూచి, విద్యార్థి విధాయకములతో నెంత తఱచుగ సందర్భపడిన నంత తఱచుగ తనయింటికి వచ్చుచుండవలసినదని బ్రాహ్మణపుత్రునకు తెలిపి పాఠశాలయందలి మిత్రులకడ శలవుగొని తిరుగ తన వాహనమును చేరఁబోయెను.

షష్ఠ ప్రకరణము.

పంచమ ప్రకరణమునందుదహరింపబడిన కార్యములు జరిగిన పిమ్మట యేడేండ్లుగడచెను. అప్పటి బాలకులిప్పటికి పురుషులుగను, నప్పటి బాలికలిప్పటికి స్త్రీలుగను వృద్ధినొందినారు. యాజ్ఞవల్క్యుని వేదపాఠశాలయు, విష్ణుమిత్రుని యుద్ధశాలయు, ప్రభువులను, మంత్రులను, న్యాయాధి

పత్తులను, సిపాయిలను, వృత్తులను నేర్చిన వారిని ప్రాంతము లోనికి పంపించినది. మైత్రేయుడప్పుడే వేదాధ్యాపకుడైన తండ్రికి సాయము చేయుచు నతని పనిని పూర్తిగా చేకొనుట కుద్యుక్తుడగుచుండెను. బ్రహ్మగుప్తుడు వేదాధ్యయనమును, యుద్ధకళాభ్యాసమును సంపూర్ణముచేసి తన తండ్రిపదవిని స్వీకరింప జనకపురమును వీడి వారణాసిం జేరెను. కాని యే నగరమున తన జీవితమునందలి శ్రేష్ఠతమ కాలముగడచెనో, యే నగరమున దీర్ఘకాలము తాను విడిచియుండలేని మిత్రులు కలరో, యానగరమగు మిథిలానగరమును సందర్శించుట కతడు ప్రతియవకాశమును వినియోగించువాడు. ముఖ్యముగా సేనానాయకుడైన యజ్ఞదత్తుని కుటుంబముతో బ్రహ్మగుప్తునికి గల సంబంధములత్యంత సన్నిహితములు. ఎల్లప్పుడు నతడు వారికి ప్రియమయిన యతిథియే.

యజ్ఞదత్తుడీ సమయమున తన ప్రియకుమారియగు గంగకు స్వయంవరమహోత్సవము (పెండ్లికూతురు పెండ్లికొడుకును వరించుట) చేయుటకు సిద్ధపడుచుండెను. ఇప్పుడామె కిరువదియేండ్లు వచ్చినవి. ఆమె యపూర్వసౌందర్యమునుగూర్చియు, నామె విద్యాబుద్ధులనుగూర్చియు, నామె పరిశుద్ధ ప్రవర్తనము, మధుర స్వభావములనుగూర్చియు విదేహరాష్ట్రమునందంతట నేగాక యాదేశపు సరిహద్దుల కవల

[illegible] యాకీర్తి వ్యాపించెను. మిథిలానగరమునందలి విద్యావిశారదుల ననేకులనామె మెలుగును. వీరిలో నెవరి తయినను నామెతో రిసచో వివాదమాడగలిగి యుండెను. ఎందరో రాజులును, రాజకుమారులును నామె పాణిగ్రహణ ముంగోరుచుండిరి. తక్కినవారిమాట చెప్పనక్కఱలేదు. అయితే రహస్యముగ తనమనస్సులో నెవనినయిన వరించి యుండకపోదు. కాని యాకన్యగాని యామె తండ్రిగారు గాని సాధారణమార్గమున నామె పరిణయమగుటకు సమ్మతింపలేదు. ఉత్తమ క్షత్రియజాతియొక్క ప్రాచీన శాస్త్రీయాచారపద్ధతి నామె పెండ్లిజరుగవలయును. మహావైభవముగా స్వయంవరమహోత్సవము నడువవలయును. ఈ స్వయంవరమునకొక పందెమొడ్డవలయును. సగర్వముగా బలపరాక్రమ ప్రదర్శకమగు నద్భుతకార్యము నొనర్చిన వీరుడు. మగడై మనోహారిణియగు నీకన్యకామణి కధిపుడు కాగలడు, అనునదే పందెము. ఈ విషయములో తండ్రి కూతురు సంపూర్ణముగ నేకాభిప్రాయులై యుండిరి. క్షాత్ర స్వభావవిధేయులును, ధీరులును, సహకాంక్షులునగు బాంధవులెల్లరు నిందుకు చేయూతనిచ్చిరి. ఇట్లు నిశ్చయింపబడిన స్వయంవరమునకువలయు సన్నాహములు ప్రాచీన భారతదేశమున పేరెన్నికగన్న క్షత్రియ సేనావాహినులలో నొకటియగు మహాసేన కధిపతియగునాయకుని కీర్తి నున్నతస్థితిం

ధగిష్ఠరీతిగా బహుదివ్యముగ చేయబడినది. అనార్యులగు శూద్రరాజులతో సహా సకలసంస్థానాధీశ్వరులును, కళానిధులగు విద్వాంసులును, సమర్థులగు రాజనీతికోవిదులును మున్నగు పైని కోద్యోగులును శ్రీమంతులగు వర్తకులును వీరలందరకు నాహ్వాన పత్రికలంపబడినవి. జనకరాజ్యమునంతటను ఢంకానినాదములతో సాధారణ ప్రకటనము చేసి చాటింపబడినది. ఈ విధముగా కులమును, గోత్రమును విచారింపక పందెమును గెల్చినవానికెవ్వనికయినను గంగాదేవిని నిచ్చివేయుదుమని యెల్లరకు నెరిగించిరి. కులగోత్రవిమర్శనము స్వారిచేయు నాదినములలో నుత్తమక్షత్రియులెల్లు బహిరంగ స్వయంవరమున తమకూతుండ్రను తక్కువతరగతి పురుషులకు సైతము సమర్పించుట కియ్యకొనునంత యెక్కువగా స్వీయగౌరవస్థితిని మఱువగల్గెడివారో యాశ్చర్యముగనుండును. కాని నిజముగా ప్రాచీనకాలపు క్షత్రియులు మహోదారులును, స్వతంత్రముగ యోచింపగలవారును సత్వవృద్ధినొందువారును నై యుండిరి. అంతియేగాక మనము చదివెడు స్వయంవర విధానములయొక్క యుద్దేశమునందు కొంతవరకు గూఢమైన తత్త్వజ్ఞాన సంబంధమున్నట్లును గోచరించును. ఈ స్వయంవరముకొఱ కొడ్డినపందెము చాలదుస్తరమైనది. నిర్దిష్టమైన పరాక్రమ ప్రదర్శనము. దేశములోని మహాయోధారులందఱు కేవలము వృద్ధియశఃఖ్యాతముగల వర[illegible],

[illegible]టనే సాధ్యమగుచున్నది. అట్టిపురుషులు తక్కువజాతికి చెందినవారయినను, అర్థతః వారు క్షత్రియులే—గుణ, కర్మల ననుసరించి వారు క్షత్రియత్వము నొందినవారే. అట్టివారికి భార్యలైనందున క్షత్రియకన్యక లేవిధముచేతను హీనస్థితిని పొందరు. ఈరీతిగా హేతువాదము చేసి ప్రాచీనయోధులు స్వయంవరములు జరిపించియుండినట్లుతోచును. యజ్ఞదత్తుని విద్యావివేకములతని వీరత్వమునకు యుద్ధకౌశలమునకు తీసి పోవువాడుకానందున నతడును బహుశా యిట్లే హేతువాదము చేసియుండును.

జనకపురినుండి గంగానదికిదిగువగా పదిమైళ్ళదూరములో నిర్మింపబడిన యజ్ఞదత్తునిగృహములో స్వయంవరము జరుగవలసియుండెను, పట్టణమునకు దూరముగనున్న యా గృహమునకు దాపుననొక బహిరంగభూభాగమున నుత్సవమునకురానున్న మహాజనసమూహము కూర్చుండుటకొక రంగస్థలము నిర్మాణమయినది.

గుడిమాదిరిగొట్టుటకు చిహ్నముగా మెల్లగా చుట్టి చుట్టి తిరుగుచుండు కొయ్యనెమలి నేర్పరచిపొడుగైన స్తంభమునిమీదనమర్చి యా కాశ్వారము (స్తంభములమీదికి దింపి నచోహా) నందొక చివరనుంచిరి. నాల్గువైపుల మార్గములు గలిగి పృథమంగ రక్షించబడుచున్న యా గొప్పకట్టడముపై

నవ్యాలవర్ణములతో చిత్రితమైన మేలుకట్లు కట్టబడియెను. ఈ రంగస్థలముచుట్టును నతిథుల సౌకర్యార్థము వివిధ పరిమాణములతోడి నానారకముల గుడారములు లెక్కకు మిక్కిలిగా పాతబడి యా ప్రదేశమంతయు శిబిరనగరమువలెను, దండెత్తివచ్చిన మహాసైన్యము బసచేసిన స్థానమువలెను కన్పట్టునట్లు చేసినవి. స్థిరీకరింపబడినట్టి దినమున నుదయమునుండియు నుత్సవము ప్రారంభము కావలసియుండెను. కాని దూరదేశములనుండి యతిథులు స్థిరీకరింపబడిన దినమున కంటె చాలదినములు ముందుగనే రాసాగిరి. వచ్చినవారొక్కొకరును తమకీయబడిన గుడారములలో వసించుచుండిరి. జనకపురియతిథు లుత్సవదినమున కేవలిదినమున మధ్యాహ్నోత్తరము వచ్చిచేరిరి. యువకులు ముఖ్యముగా జాగరూకులై మర్యాదకు లోపముకలుగకుండ వీలైనంత పెంగలకడ నా స్థలమునకు పోవుటకాతురులై యుండిరి. అచటికి త్వరగ వెళ్లుటకు ప్రేరేపకహేతువు మరియొకటికూడ నుండెను. అచోట పక్షులును, నానాజాతుల మృగములును కొల్లలుగ నుండి మేలైనవేటలాడ వీలుండెను. మనకిప్పుడు వాడుకలో నున్న శ్రేష్ఠమగు జాలమవస్తువును యువకుల బాణముల కొరకు సిద్ధపరచినట్టివారును గతకాలమున ననేకములయిన పావక్రతు, యజ్ఞములను పాడుచేసి కొందరనో యార్యులనుచంపి ఎత్తుకొనిపోయినట్టివారునునగు నాటిరు నివాసు

లంబాడి ప్రభృతులు నివసించుచుండెడి చిన్న చిన్న పల్లెలున్నూ దగ్గర దగ్గరగానేయుండెను. ఆ యడవి చిట్టకొండలలో నక్కడక్కడ నుండెను. ఇరుదుపైరము దేశమువందనేక భాగములందా ర్యనివాసగ్రామములున్నియు నాగరికప్రజల దోపిడికి పాల్పడి యున్నవి. కాని మహానగరమగు మిథిలయొక్క సామీప్యతయు ప్రబలుడగు రాజను జనకుని కీర్తియు నీకొండజనులను ఔకరించి వారార్య రక్తముయొక్క రుచిని, యార్యధనము యొక్క సుఖానుభవమును మఱచిపోవునట్లు చేసివైచెను. స్పష్టముగ తెలియుచున్నవారి సాధుత్వమునకు బదులుగ జనకుడు తనరాజ్యములో నెచటకనుబడినను నట్టివారికి కొండలలోనివారి యాశ్రయములలో నిశ్చింతగనుండుటకును, వారి యాటవిక స్వభావానుసారముగ వేట, చేపలంబట్టుట యను పనులను నెమ్మదితో చేసికొనుటకును నవకాశమిచ్చియుండెను. కాబట్టి యజ్ఞదత్తుని భవనమునకు కొనితేగవచ్చినట్టి వేటతమకముగల యువకులు స్వయంవరదినమున కీవలిదినము సాయంకాలమున తాము వధింపనెంచిన మృగములలో నా యాటవికులనుగూడ చేర్చుటకు తలపడలేదు.

కాని యదృష్టము మఱియొకరీతిన విధించినదని మనము క్రమముగ కనుగొందుము. అప్పుడే వచ్చినట్టి మిథిలానగరవాసులు గుంపులుగుంపులుగా, [illegible] యుత్సవార్థము, సేనాం

బడిన ప్రతియొక్కరును వింతగచూచుచు తిలకనగరము యొక్క చుట్టుపట్టుల ప్రదేశమునందలి ప్రకృతిసౌందర్యమును ఆనందించుచు స్వయంవరభూమి యందటు నిటు తిరుగు చుండిరి. గంగాసుందరి కరగ్రహణమును కోరువారితో సహా కొందరు యువకులగు విలుకాండ్రు చిన్నదగు నొక కొండచెంత పిట్టలను వేటాడుచుండిరి. రేపు పొద్దుట తమ చేతిని ప్రయోగింపవలసిన దుస్తరకార్యముకొరకు వారు తమంతటతాము విస్పష్టముగా సంసిద్ధులగుచుండిరి. గంగ కరమున కాసింపనివాడైనను మైత్రేయుడీ గుమితోనుండెను. అతను తనధనుస్సును తెచ్చెను. ఒకటి, రెండు పిట్టలఁ గొట్టెను. కానియతనిమనస్సు వేటయందు లేదనుట తెల్లము. అతడు క్రమక్రమముగా తనచెలికాండ్రను వీడి యేయుద్దేశ ములేకుండ దూరమునకు నడచిపోయెను. అతడు స్వయంవ రమునుగూర్చి తలపోయుచుండెను. అయ్యది మరుదివసము జరుగబోవునదిగాక దానిజాడననుసరించి యేనాడో యొక నాడు జరుగనైయున్న స్వయంవరము. అది విష్ణుమిత్రుని కూతురును, విద్యావిశారదయు, సౌందర్యవిలసితయు నగు సరస్వతియొక్క సంభావ్యమైన స్వయంవరము. ఆస్వయం వరోత్సవమిపుడు కేవలము సంభావ్యమాత్రమే. ఐనప్పు టికిని దానినిగూర్చిన తలంపాయువకుని నుండి వేగముగ

కొట్టుకొనుచల్లుచేసెను. ఎఱ్ఱనిదగు నతనిముఖమునందొక కళ్ళ ముసు తెరమువేసెను. సరస్వతీకన్యకరగ్రహణమును తాసాధింపఁగలనని యతఁడెఱుంగును. అతఁడు నేర్పుకాఁడగు విలుకాఁడైయుండుట సందియము లేదు. కాని బహుకాలముగ శిక్షణనొందినట్టి ధనుర్వేదాచార్యుని శిష్యులతో తానేవిధముగాని సమానుఁడని యతఁడనుకొనలేదు. అంతేగాక స్వయంవరము కులమును, పదవిని లెక్కచేయక సర్వులకు ప్రవేశాధికారమిచ్చునదైయుండినను వేదాధ్యాయకుని కొడుకు క్షత్రియకన్యకకొఱకు విలువిద్యయే వృత్తిగాగల ధనుర్ధరులతో పోటిచేయుటయను నభిప్రాయము జనసమ్మతమైనదిగ నుండలేదు. అతని తండ్రియగు మిత్రుఁడు క్షత్రియకన్యకను ముఖ్యముగా నతని ప్రియమిత్రుఁడగు విష్ణుమిత్రుని కొమరితను సాధారణమార్గమున నతనికొడుకునకు పెండ్లిచేసినచో నాయన కోడలుగ స్వీకరించుట కభ్యంతరములేనివాఁడైనను అప్పటికి నట్టి పోటీపరీక్షకు పోవసమ్మతించునని యతఁడంత దూరము నరసిచూడజాలఁడు. ఈతలంపులు పైకేర్పడి యతని విచారగ్రస్తునిఁ జేసివైచినవి. ఇన్నిసంవత్సరములనుండి హృదయమను నున్నతపీఠముపై నుంచి పూజించుచుండిన యాదేవతను మెల్లగా క్రిందికి దించుటవసరమని వివేకము బలవంతపెట్టసాగెను. సుమూర్తిరిగ చింతాక్రాంతుఁడై యుక్కి తనమనస్సునకు చూపెను! అయినచో పూజింపబడు

వస్తువేదో యుండియే. తీవ్రతరములగు నాతని వాంఛలయొక్క-
యింద్రజాలమువలన యక్షిణీవిద్య చేయబడినదా యన్నట్టి
లుండెను. తనయీడు బాలికలు కొందఱితో కలసి సరస్వతి
యచటి సుందర సృష్టిసందర్శనముచేసి యానందించుచు
నటునిటు నడయాడుచుండెను. ఆమె మైత్రేయుని చూచినదో
లేదో కాని యడవిపూవులతో నిండియుండిన పొదయొకటి
తత్క్షణమే యామెశ్రద్ధ నాకర్షింపగా సఖులనెల్లను విడిచి
యామె పైపునకేగినది. పువ్వులనేరుకొనుటయందలి సంతోష
మామెను క్రమక్రమముగా దూరదూరమునకు గొంపోయి
తుదకొక యున్నతభూమి యామెచెలిమికత్తెలకామె కనుబడ
కుండ మఱుగుపడుటకు తోడ్పడునట్లుచేసెను. ఇంకొక
ప్రక్కను మైత్రేయుడు పిట్టల వేటకాండ్రను వదలి మెల్ల
మెల్లగా దా దవ్వునకు నడచిపోవుచు నామెతో కుశలప్రశ్న చేయు
టకుగాని, మాటలాడుటకుగాని మనస్సులో నుద్దేశము లేనప్పు
టికిని హృదయాధిదేవతయగు సరస్వతి సమీపమున కేగ
బడుచుండెను. ఇంతలో నాకస్మికముగ నాకన్యకామణి
కెవ్వున కేకవేసెను. ఆ కేక భయోత్పాదకమైయుం
డెను. మైత్రేయుడు తలనెత్తి (ఇంతవఱకు నాతడు నేల
తట్టుగ చూచుచు కలలుకనుచుండెను) యామె యెలి
ప్పుడు, ఘోరాకారుడగు నొక కొండవానిచే గట్టిగ

పట్టుకొనబడి కొంతదూరములో గోచరించుచున్న గట్లవరుస పై పరుగున కొనిపోబడుచుండుటను చూచెను. వెంటనే అతడా రక్కసుని వెన్నాడి క్రోధముతో కేకలు వేయుచు పరుగెత్తుచు గురిచూచికొట్టుటకు యత్నించుచుండెను. కాని కృతకార్యుడు కాలేదు. అటవికుని పడగొట్టుటకును, నాతని గమనము నరికట్టుటకును ప్రయోగింపబడు బాణము వాని భుజముపైయున్న కన్యను గాయపఱచవచ్చును, లేదా చంపి వేయవచ్చును. కావున వానిని వెంబడించు మైత్రేయున కొక్కటే మార్గముకలదు. కొండవాని నడకవేగమును మించిన నడకవేగముతోపోయి వానింబట్టవలయును. ఇందు కతడు యావచ్ఛక్తిని వినియోగించి ప్రయత్నములంజేయు చుండెను. ఇటులుండ నాయనాగరికుడు తనపట్టు విడిపించు కొనుటకై ప్రయాసపడుచు, పెనఁగులాడుచున్న అబలయగు నాయువతిలలామను కదలలేని మెదలలేని దానింజేయు నిమిత్తము తటాలున భుజములమీద నెత్తుకొని · మడతపెట్టినట్టి తనమెడచుట్టు బిగవైచి యామె చేతులను, పాదములను తన రెండు హస్తములతో బిగించిపట్టుకొనెను. మైత్రేయుడిది చూచి ధైర్యమువహించి శత్రుశరీరమున కధోభాగమున గురిచూచి సంధించిన, శరము ప్రయోగించెను. ఆనారచ మామానవాకృతిని చిట్టచివర గ్రుంధిన కండ్లగెలుపుగల కాటి మ్మువలెనె నేలఁగూలఁబడెను. కాని బాగ పైన తురబిగి పడ

అగాధమువదల్చుకొని తైలపడి ప్రాణదాత మైత్రుని పడుగు వ్రాలెను. తదనంతరకరానుపోయి దాడబడిన బాహువులపై బడి డాగోపురి వేటకానిచే గొట్టబడిన పావురమువలె గజగజ వడఁకసాగెను. కాని తానతనిచే నెంతగా బాధింపబడుచుం డెనో అంతయెక్కువగా తానవని పక్షమును వాంఛించు చుండినదో అట్టి ప్రేమికుని మృదుల, మనోహర సంస్పర్శ మామెకు వశమవకారిదై వర్తించినందున శీఘ్రముగ స్వస్థత జెంది పూర్వస్థితికివచ్చెను. పిట్టల వేటాడుచుండిన మైత్రే యుని చెలికాండ్రు సరస్వతి కేకలచేతను, మైత్రేయుని యడుపులచేతను నాకర్షింపబడి యిప్పటికే వారిం జేరినారు. వీరి తరువాత సరస్వతి సఖిమాఱులుపోయి భయపెట్టుటచేత కదలికనొంది శిబిరమునుండి బైలుదేరిన విస్తారసంఖ్యాకులగు నితర జనులు వచ్చిచేరిరి. ఈ గుంపులు నిలిచిన చోటికి కొంచెము దూరమున రక్తప్రవాహములోఁబడి పొర్లుచు నాటవికుడు పడియుండెను. ఒక్కచూపుతోడ నవస్థయెట్టిదో యెల్లరును గ్రహించిరి. రక్కసునితో తాను తారసిల్లిన సమాచారమంతయు మైత్రేయుడు తెలుపకముందే సంగతి వారికి విదితమైనది. ఆరాక్షసుని చూచినతోడనే సాయుధు లగు యువకులు కొందఱు వానికడకు పరువిడిరి. వారిలో ముందు పోయినవాడు తనఖడ్గముతో నొక్కవ్రేటు వేసి వానిం జంపెను. [illegible]

మాత్రమే కాదు. ఆయదృష్ట హీనజాతికి చెందిన జనులొక గట్టు చివర బారులీరి యెదుటఁగన్పట్టిరి. వారు తమ చేష్టల ద్వారా తమ యభిప్రాయము స్నేహభావమునకు చాల దూరముగనున్నట్లు తెలియఁబఱచి యాతావున గుమిగూడియుండిన కోపోద్దీపితులగు క్షత్రియులనుండి శరపరంపరల నాహ్వానించి కేవలము బాణమేఘాచ్ఛన్నులై పోయిరి. అమ్ముల మోఘముగ పనిచేయుటచే కాలవ్ణకాయులయొక్క దీర్ఘపంక్తిలో మొదటిసారి కురిసిన బాణవర్షపాతానంతర మిద్దరు, ముగ్గురు మాత్రమె గోచరించిరి. ఇయ్యది సైతమా జగడగొండి యువకులయొక్క మహోగ్రక్రోధానలజ్వాలలను శమింపజేయదయ్యె. దూరముగనున్న పర్వతపంక్తిపై తెల్లనిమాసికలమాదిరిగా గన్పట్టుచున్న చిన్న చిన్న పల్లెలు హానికిని, దురాలోచనకును నాశ్రయములని శంకించి యాగ్రామములను ముట్టడింప నిశ్చయించి వేగముతో ముందుకుపోసాగిరి. కాని కొన్నియడుగులు వేయునంతలో ఆగు ఆగు అను కేకలు వినఁబడి వారిగమనమును నిరోధించెను. బలియమైన సైనిక దళముతో స్వయముగా సేనాధిపతియే యేతెంచినాడు. ఆయన క్షత్రియ యువకులను సంబోధించి యిట్లు వచించెను. "ఓ నా చిన్న మిత్రులారా! నా కొఱకు మీ ప్రయత్నము మానుడని నేను మిమ్ము వేడుచున్నాను. మనము క్షత్రియులము. అవశ్యకమైనపుడు రక్తపాతము చేయుటకు వెనుకాడరాదు.

కాని యిదిగో దూరమున గోచరించుచున్న గ్రామములు మన కెట్టి కీడునుచేయ లేదు. ఒక దౌర్భాగ్యుని దౌర్జన్యమున కలని ప్రాణము తీయబడి ప్రతిచేయబడినది. అది కేవలమా తని స్వకీయమైన బుద్ధిహీనతకు ఫలితము కానోపును. అతని యందు సానుభూతి నగపఱచినవారు కొందఱు కూడ నొక విధముగా యుక్తమరణమునకే పాల్పడిరి. కాన పవిత్రమగు నుత్సవము ముందటి సాయంతనమున మనమిక నెక్కువ రక్త పాతము చేయవద్దు. నేనిచట బలవత్తరమైన కావలిగా నీ సిపాయిలనుంచెదను. వారీరాత్రియంతయును, రేపుపగలంత యును నిండియుండి చెఱుపుచేయు దుష్టులెవరును స్వయంవర ప్రదేశమును సమీపింపకుండగాపాడెదరు. ఈముందు జాగ్ర తచాలునని నానమ్మిక. జరిగినదానికై మనము విచారపడ నక్కర లేదు. ఒకస్వయంవరమింకొక స్వయంవరమునకు ముందు జరుగుట యెక్కువ శుభకరము" ఈమాటలననుచు సేనానాయకుడు మైత్రేయునివంకను, నతనిచుట్టునున్న యువ కులవంకను మందహాసముతో చూచెను. వారుకూడ సేనా నాయకునివంక జూచి పిమ్మట నొకరినొకరు చూచు కొని నవ్వుకొనిరి. సేనాధిపతి పెద్దవాడైనను సతని హృదయ మింకను యౌవనముకలదై తమ హృదయములతో సంబం ధము కలిగియున్నదని వారు గ్రహించిరి. ఒక్కొకరి హృద యములోపల నేదియనుకొనబడుచుండెనో సరిగ దానినే సేనా

ధివరించెను. సరస్వతీదేవి తనస్వయంవరమును ముందుగ జేసుకొనెను.

పైన వివరింపబడిన విధమున ప్రత్యక్షముగ స్వయంవరము జరిగిన పిమ్మట వేరొకస్వయంవరమెద్దియు నెవ్వరిచేతను నామె కొఱకు ద్దేశింపబడలేదు. కాని నేనిపుడు గంగాస్వయంవర వర్ణనమునకుఁగడంగవలయును.

స్వయంవరమహోత్సవమునకు నిర్ణీతదినమగు మఱుదినము మానసోల్లాసకరములగు శ్రావ్యసంగీతవాద్య విశేషములతోడను, బాకా, భేరీ తూర్యనినాదములతోడను తెల్లవాఱినది. ఉత్సాహకరము నాహ్లాదకరమునగు వేడుకంజూడ కుతూహలాయత్తచిత్తులై యున్న క్షత్రియుల హృదయములు సంతోషముతో నుప్పొంగినవి. గతరాత్రి శిబిరములో నెవ్వరికి గాని, నిదుర గాని లేదనవచ్చును. నగరమునుండి క్రిందటి దినము రానివారగు ప్రజలు తెల్లవాఱకముందు చాల సేపటినుండియు తండోపతండములుగ రాదొడలిడిరి. ప్రభాతమై యొకగంటయైనఁగాకపూర్వమే బ్రహ్మాండమైన విశాల స్వయంవరరంగము జనులతో క్రిక్కిరిసిపోయినది. అదృశ్యము శోభాయమానమై, మహదానందసమేతమై యాదివఱకు జరిగిన వేడుకలనన్నిటిని మించియుండెను. తాత్కాలముచే చుట్టుకొనబడిన విశాలప్రదేశమునందొక కొనయందు

క్రొత్తగా స్థాపితమైన సింహాసనముపై విదేహరాజ్యాధిపతి యగు జనకమహారాజాసీనుడై యుండ మంత్రులు, నాలోచ నాసభవారు నాయనను పరివేష్టించి యుపవిష్టులై యుండిరి. రాజుగారికెదురుగా బహిరంగభూమియొక్క రెండవకొన యందు పోటీచేయువారు నిల్చుండుట కొఱకైనతిన్నె యమ ర్పబడెను. అతిన్నెకు దాపుగ లక్ష్యము—చాల పొడుగైన స్తంభముయొక్క తుట్టతుదను సాధారణయంత్రములద్వారా నెమ్మదిగా చుట్టితిరుగుచుండు కొయ్యనెమలియమర్పబడెను. ఈకృత్రిమమయూర నేత్రములయందొక నేత్రము లక్ష్య స్థానముగ నిరూపితమైనది. ఉపవేశనార్థము నిర్మితమైనట్టి యాసన విశేషమునందలి పైభాగములో నగ్రాంశము సేనా ధిపతి యాహ్వానముపై పోటీచేయు స్పర్ధాళువులుగను, నూర కచూచు ప్రేక్షకులుగను వచ్చియుండిన బహుళ సంఖ్యాకు లగు విదేశప్రభువులచేతను, రాజకుమారులచేతను నాక్రాంత మయ్యెను. తక్కిన యర్ధభాగము నారీమణులచే నాక్రమింప బడినది. ఆస్త్రీరత్నముల నడుమచుక్కలలోని చంద్రునిభంగి నంతమంది హృదయములలోని వాంఛకు లక్ష్యమై విలసిల్లెడు కన్యకామణి ప్రకాశించుచుండెను. వనితామణులును, ప్రభు వులును ధరించియున్న రంగురంగుల దివ్యాంబరములయొక్క యు ప్రభువులయొద్ద తళతళలాడెడు నాయుధములయొక్కయు కాంతిధాళధళ్యముదయించుచున్న సూర్యుని తేజముతో ప్రతి

స్పర్థచేయుచున్నట్లు కన్పట్టెను. ఆయాసనమునందలి మిగత భాగములు జనకరాజ్యమున కావలనున్న చేరువరాష్ట్రములనుండియు, దూరరాష్ట్రములనుండియు, జనకుని పరిపాలనలోనున్న సకలప్రదేశములనుండియు నాగతులై సంఘములోని సర్వవర్ణములకు, సర్వశ్రేణులకు చెందియున్న మహాజన సమూహముతో నిండిపోయినవి. బాకాతుత్తారాలు దిక్కులుపిక్కటిల్లునట్లు కమాఉగామ్రోగి యుత్సవప్రారంభసమయ ప్రకటనముంగావించెను. సైన్యసంబంధిక సంగీతముముగిసి, దానికంటెను కోమలమును, పావనమును నగు హోతలు, అధ్వర్యులు, ఉద్గాత్రులనబడు పురోహితబృందముయొక్క గానమారంభమాయెను. వీరలు ఋగ్వేదమంత్రములను, యజుర్వేదమంత్రములను, సామవేదమంత్రములను వరుసగ పాడుచుండిరి. పిమ్మట రాజాజ్ఞచే దూతలేచి నిలచి కన్యకయొక్క తండ్రిపక్షమున స్వయంవరోపయోగమును, దానితత్త్వమును తెలియజేయుచు గిరగిరతిరిగెడు కొయ్యనెమలి కండ్లలో నొకదానింగొట్టుటలో జయముగాంచిన పురుషుడు బ్రాహ్మణుడుగాని, క్షత్రియుడుగాని, వైశ్యుడుగాని శూద్రుడుగాని యెవ్వాడైనను నతనిని గంగాదేవి భర్తగావరించునని చాటిచెప్పెను. ప్రకటనానంతరము సభ స్తబ్ధమైచూపట్టె. పందెము మిక్కిలి యసాధ్యమైనదిగదోచె. మహాప్రవీణులగు విలుకాండ్రుకూడ వెనుక ముందులరయుచున్నట్లు కన్పట్టిరి. పై

భాగమున కానాసీనుడై యుండిన కాపురుండి లేచి గౌరవత మును తెలుపునట్టి మందగమనముతో క్రిందికిదిగివచ్చి నౌకా నౌక ప్రభువుయొక్క యస్త్రీక స్త్రీగణగణధ్వనులవలన నిశ్శబ్దతదూరీకృతమై యందఱిచూపులు నారాజుమీదనే నిలువబడి సమగ్రజనసమూహములో, విమర్శనము, నిరీక్షణము ప్రవర్తిల్లెను. ఆపోటచేయవచ్చిన పురుషుని పేరు, కులము తెలుపబడలేదు. మకుటయుక్తమగు మస్తకము మాత్రమతి డొకరాష్ట్రాధిపుడను సంగతి నెఱిగించుచుండెను. స్వయంవరప్రతిజ్ఞయందు స్పర్ధులను పంక్తిగొమటిలకుగాని, సభికులకుగాని సెలుకపఱచుటాచారమైయుండలేదు. పందెమునొద్దకుండ జరుపు స్వయంవరములలో మాత్రమిట్లు పరిచయపఱచుట వాడుకలోనుండెను. కాబట్టి దూతిస్వయముగ వదలిపెట్టిన పనిని నేనునుచేయను. స్పర్ధులలోవిజేత గోచరించువఱకు తక్కుంగలవారినెల్లతని నపరిచితులుగనేయుండనిందు. వేడుకపోట్లాటవంటియీపోటికి దారితీసిన రాజుగారిపజయము నొందినారని చెప్పనక్కఱలేదు. అతని తఱువాత పందొమ్మిదిమంది యస్లేయపజయము నొందిరి. ఇందుకొందఱురాజులు, రాకొమరులతోగూడ సైనికోద్యోగులు, సేనలోనిసిపాయిలు, ధనుర్విద్యాగురువులగు బ్రాహ్మణులు, క్షత్రియులు, కొలదిమంది శూద్రజాతి ప్రభువులు, కూడ్రయోధులునుండిరి. మొదటి యిరువదిమంది స్పర్ధులు పరాజయము నొందినమీదట

మలుల కొంతసేపు నిశ్శబ్దమయ్యెను. వింతరివీరులైనారు.
తరువాత జనకపురి ధనుర్వేదాచార్యుడగు విశ్వామిత్రుడు తన
శిష్యులకు చిన్నవి మార్గముచూపునిమిత్తము లేచెను. అతని
శిష్యులలో పదిమంది యతనిపాదములకడఁగూర్చుండి తామా
కఠోరకార్యమును సాధింపబోయినపుడు తమప్రక్కననిలిచి
యుత్సాహోపదేశముల ననుగ్రహింపుచుండవలెనని బలవంత
పెట్టుటచేత విశ్వామిత్రుడందులకియ్యకొనెను. కర్తవ్యనిష్ఠ,
యభిరుచి రెండును నాతనినట్లంగీకరింప ప్రేరేపించినవి. తన
శిష్యుడొక వేళ కృతకార్యుడైయెనా వానికీర్తియందొక భాగ
ము తనదేయగుంగదా ! కావున నొక్కరొక్కరుగా యువ
కులు లేచి గురునిప్రామాలనిలచి తమయమ్ములను విసరుటకు
పూర్వమాయాచార్యుని యుపదేశముల నాలకించుచుండిరి.
అతని యుపదేశస్వరూపమిట్లుండెను. "పక్షిపై మీచూపు
నిల్పుడు. తక్కిన దృశ్యము మీకగోచరముగునట్లు చూడుడు.
గుండ్రముగా తిరుగుటలో పక్షినేత్రములు మీవైపునకు
వచ్చుటకెంత సమయముపట్టునో బాణముపోయి దానిందాకు
టకెంతసమయముపట్టునో పరిచూచుకొనుడు. కొట్టదలచిన
కన్ను మీయెదుటికిరాగనే నారాచముపోయినాటునట్లుగా
మనస్సులో కాలవ్యవధిని సవరించుకొని యాకన్ను మీకు
గోచరముకాక పూర్వమే మీయమ్ములంపుడు. ఎప్పుడు
కొట్టవలయునో సంకోచింపరాదు. అట్లుచేయుట యనార్యము

మగును. తగినక్షణమున మీయంతట మీరే గ్రహింప వలయు.''

ఇట్టి సంగ్రహోపదేశము చేయబడినప్పటికిని నీపట్టులో తొమ్మిదిమంది పరాజయముపొందిరి. వీరియందొక్కరుడు బ్రాహ్మణుడు. ఏడుగురు రాచవారు. ఒకరుడు వైశ్యుడు. ఇందు కొందఱు లక్ష్యమునకు చాలదగ్గరగాపోయిరి. వారి శరములు లక్ష్యస్థానమునంటుచు పైపైనతగులుచు వదలి తొలగిపోయినవి. అటుపిమ్మట నాపట్టులో చివరివాడు, ఘటిల్లిన ప్రకారము జయముగాంచినవాడు నగు స్పర్థిలేచెను. అతడు మనమిత్రమైన బ్రాహ్మణపుత్రుడే, కాని మఱియొకడు కాడు. స్వయంవరప్రకటనమాత్రనిని కాశికాపురినుండి జనకపురికింగొనివచ్చినదని చెప్పకుండనే పాఠకులూహించుకొని యుండవచ్చును. విదేహరాజధానిలో నతడుసుపరిచితుడు. అతని విలువిద్యానైపుణ్యమెల్లవారికి విదితమే. విద్యార్థిదశయందనేకమైన వేడుకకయ్యములలో నతడు తన ప్రత్యేకత నగపఱచియున్నని బహుమానములందుకొనియుండెను. తండ్రిగారి పనిని స్వీకరించినప్పటినుండియు నతని మహైశ్వర్యమునుగూర్చియు, దాతృత్వమునుగూర్చియుకూడ నధిక సంఖ్యాకులెఱిగియున్నారు. జనకపురమున నతని నెఱిగియున్న వారెల్లరు నతనియందత్యంత గౌరవభావము కలిగియుండిరి.

ఆకారణముచేత వతడు ధనుస్సుచేకొని లక్ష్యము ముందట నిలువగనే యెల్లరిచూపులు నాతనిమీదనే నిలిచినవి. భావ నలు చాలదూరము పర్వులిడినవి. బ్రహ్మగుప్తుడు తప్పక జయించుననని యనేకమంది తలంచిరి. అతనిగురువు "వత్సా! లక్ష్యము మీదనే మనస్సు కేంద్రీకృతముకాక పూర్వము శరమును విడువకుము." అని చెప్పెను. అందఱును నిశ్శబ్ద ముగనుండ కొన్ని నిమేషములు గడచిన పిదప గురువాచిన్న వాని నిట్లుప్రశ్నించెను. "ఇపుడు నీవేమిచూచుచున్నావో నాకు చెప్పుము ?"

"నేను కేవలము పక్షి నేచూచుచున్నాను. ఈప్రేక్ష కులు నాకనుల కదృశ్యులై యున్నారు." అని బ్రహ్మగుప్తుడు బదులుపలికెను. అపుడు గురువు.

"మంచిది. ఇంకను బాణము వేయవద్దు. రవంత సేపాగుము." అనివచించెను. మఱల కొంతసేపు నిశ్శబ్దముగ గడచిన వెనుక గురువు "ఇపుడేమి చూచుచున్నావు ?" అని పృచ్ఛచేసెను. "నావైపునకు, నవతలివైపునకు తిరుగు చున్న పక్షి నేత్రములను మాత్రమే నేనుచూచుచున్నాను." అని బ్రహ్మగుప్తుడుత్తరమిచ్చెను.

"సరే. కొలతలుగ్రహించి యుక్తక్షణమునందస్త్ర మును ప్రయోగింపుము." అని గురుడు తిరిగివచించెను. మాటి

కొన్ని నిమిషములు గడచినవి. బ్రహ్మగుప్తుడు తన శిలీంద్రముసు ప్రయోగముచేసెను. ఆకాశము నెమలియొక్క మెడమకంటెలోదూరి కుడికంటిగుండపోయెను. కన్నులలో గ్రుచ్చుకొనియున్న బాణముతో సహా గిరగిరందిరుగుచున్న పక్షిసంగముచూచిరి. మహాజనసమూహమునుండి వచ్చు శ్లాఘనధ్వనులు మిన్నుముట్ట, బాకా, తుతారాలయొక్కయు, నితరవాద్య విశేషములయొక్కయు నాదముభూనభోంతరముల నింపివేసెను. ఈసందడిలోనే లావణ్యవతియగు గంగాకన్యక యాయున్నతాసనముదిగ్గి చెలికత్తెలతోడఁగూడివచ్చి వర సుందరకుసుమవిసరము కూర్పబడిన యనర్ఘపుష్పహారముతో శీతయొక్క కంఠమునలంకరించి, తానువరించినట్టి భర్త గా నతనిని మన్నించెను. జనసమూహముయొక్క యుత్సాహ మునకు పారములేకుండెను. ఉల్లాసధ్వనులు, నభినందనములు ముగిసి రంగస్థలము విజనమగునప్పటికి మధ్యాహ్నము దాటి పోయెను. స్వయంవరమహోత్సవమైన వెంటనే గంగాకన్య వివాహమహోత్సవము జరిగినది. ఈయుత్సవములు సమాప్తమైన పిమ్మట సేనాధిపతి తన భవనమును, శిబిరమును నర స్వతీకన్యక వివాహము నిమిత్తము తనసఖుడైన ధనుర్వేదా చార్యునకిచ్చెను.

ఈరెండు వైవాహిక కార్యములందును సంభవిల్లినట్టి యామోదప్రమోదములను గురించి వర్ణింపవలసిన యాక

క్షత్రియుఁడుగాని, నూతనముగా జీవితరథములో ప్రవేశించినట్టి తరుణవయస్కులగు నా పురుషులచర్యనారయఁదలఁచిన యాజ్ఞవల్క్య కథగాని, నాఁడు లేదు. పాఠకులకు బాగుగ తెలియుటకొఱకు గాను మైత్రేయుడు క్షత్రియస్త్రీని పెండ్లియాడినందున నతని బ్రాహ్మణత్వమునకేలోటును వాటిల్లలేదనియు, బ్రహ్మగుప్తుడు యజ్ఞదత్తుని పుత్రికను పెండ్లియాడినందున నతని వైశ్యత్వము పెరుగక, తరుగక నాతఁడప్పటివలెనే గౌరవనీయుఁడగు వైశ్యుఁడుగ, వర్తకుఁడుగా నుండెననియు మాత్రము చెప్పనగును.

ఈవివాహములవలన నుత్పత్తినొందిన సంతానము బ్రాహ్మణులును, వైశ్యులునునైరి కాని మరియొకరెవ్వరో మాత్రము కాలేదు. ఆకాలపు జాతిభేదము లీకాలపు జాతిభేదములవంటివి కావు.

నేనీకథ కెవరిపేరు పెట్టితినో ఆమైత్రేయునిగూర్చి కొన్నిమాటలుచెప్పి దీనిని ముగించెదను. పైన నుదాహృతములైన వేడుకలయందు మైత్రేయి కాత్యాయనీ యాజ్ఞవల్క్యులతో కలిసి హృదయపూర్వకముగా పాల్గొని సంతసించెనని వేఱచెప్పఁబనిలేదు.

ఇదివఱకే తెలిపిన విధమున చాలపెద్దవయస్సులో యాజ్ఞవల్క్యుఁడు వనవాసమునకేగుదనుక నా[illegible]తో

నాయొక్కయుత్తమప్రవిత్తముగ నప్పు సల్పుచునేయుండెను. పెండ్లి పెద్దవాడై గృహస్థజీవనములో ప్రవేశించిన కొడుకునకు కుటుంబభారము నప్పగించి యాజ్ఞవల్క్యమునికిగను మైత్రేయి సవతియగు కాత్యాయనీదేవివలనను, మాయి బిడ్డలవలనను ప్రేమింపబడుచు తనపతియుండి తానుపొంది యున్న జ్ఞానమును వారి వారి గ్రహణ, ధారణాశక్తుల ననుసరించి బోధించుచు హాయిగా కాలయాపన మొనర్చుచుండెను. అయినను సంతానము కలుగలేదు. ఏకాంతవాసముచేయబోవు నపుడామె భర్తయైన యాజ్ఞవల్క్యుడు తన యాస్తిని పంచి యామెకీయబోగా నామె స్వీకరింపలేదని మునుమీవలనే తెలిసికొనియున్నాము. కావున నామె యాధ్యాత్మికవిచారణములకు, ధ్యానములకు ప్రతిబంధకములగు నితరచింతలులేనిదై పినతల్లియగు గార్గిదేవివలె, వివాహితయగు నారీమణి అయిన్న బ్రహ్మచారిణియగు రమణికంతకును పోలియుండ ఏలుకలదో యామెసరకట పోలియుండెను.

సమాప్తము.



[illegible]

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
[illegible]	[illegible]	[illegible]	[illegible]
4	5	[illegible]	[illegible]
6	17	[illegible]	[illegible]
5	17	[illegible]	[illegible]
13	7	[illegible]	[illegible]
13	8	[illegible]	[illegible]
18	4	[illegible]	[illegible]
20	9	[illegible]	[illegible]
		[illegible]	[illegible]
22	10	[illegible]	[illegible]
23	7	[illegible]	[illegible]
24	11	[illegible]	[illegible]
27	13	[illegible]	[illegible]
27	13	[illegible]	[illegible]
29	5	[illegible]	[illegible]
31	10	[illegible]	[illegible]
31	19	[illegible]	[illegible]
36	16	[illegible]	[illegible]
48	5	[illegible]	[illegible]
48	7	[illegible]	[illegible]

సవరణపట్టీ.

పుట	పం_క్తి	తప్పు	ఒప్పు
3	20	బోథా	బోధా
4	5	కెల్లి	కెల్లి
4	17	తెలుకగా	తెలుపగా
5	17	కాయసమర్పత	కాయసమర్థత
12	7	ప్రతిథ కెంత	ప్రతిధయుం కెంత
13	8	యుత్ప్రవృత్తి	యుత్ప్ర.వృత్తి
18	4	ప్రాణిగ్రహణము	పాణిగ్రహణము
20	9	కొన్నినిమిషములు గడచిన	కొన్నినిమిషములు గడచినది
22	10	యాభృతపాడా	యాభృతషుడా
23	7	సమతయుస్కృలం	సుమతయుస్కృలం
24	11	కనేకనివనయములలో	కనేక నివయ ములలో
27	12	పినతల్లి గారి	పినతల్లి గారి
27	12	మాత్రకుటి	మాతృకుట్టి
29	5	గమ్యస్తానము	గమ్యస్థానము
31	10	కుండలేదయ్యో	కుండలేదయ్యో
31	19	కారాక్యేమగను	కరాక్యేమగను
36	16	ధూపముకాసన	ధూపముకాసన
48	5	కానము	స్థానము
48	7	దానినిసుపరించి	దానిసుపరించి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
52	19	యోవినేజ్ఞాతిష్ఠన్	యోవిజ్ఞానేతిష్ఠన్
65	10	గూర్చివిజ్ఞానము	గూర్చినజ్ఞానము
66	18	జగత్కార్యుడు	జగత్కార్యుడు
69	20	చేవంతునిలో	చేవనంతునిలో
70	4	అభ్యాఠముగ	అభ్యాసముగ
70	11	మునకప్రదం	మునకప్రదప్రదం
77	8	పరిశుద్ధతిరేక పరిభావము	పరిశుద్ధవిరేక పరిభావము
84	4	రాజకుమాకులను	రాజకుమారులను
87	18	అతిధులు	అతిథులు
92	19	ఆచారచమా	ఆచారకమా